తెలంగాణాలో జాతీయోద్యమాలు

దేవులపల్లి రామానుజరావు

మన జాతీయోద్యమాలు - ౧

తెలంగాణలో జాతీయోద్యమాలు

దేవులపల్లి రామానుజరావు

ద్వితీయ ముద్రణ : జూన్ 1967
తృతీయ ముద్రణ : జూన్ 1984

మూల్యము రు. 6-00

ముద్రణ :
పద్మావతీ ఆర్ట్ ప్రింటర్స్,
హైదర్‌గూడ-హైదరాబాద్.

విషయసూచిక

—: o :—

తొలి పలుకు

భారత దేశమునందలి తక్కిన రాష్ట్రములలోవలెనే హైదరాబాదు రాజ్యములోను స్వాతంత్రోద్యమాలు, విప్లవోద్యమాలు తలఎత్తి కొనసాగినవి. తెలంగాణములో పై ఉద్యమాలతోబాటు సాంస్కృతికోద్యమముగూడ సమర్థవంతముగా సాగింపబడి అఖిలాంధ్రదేశము ఒక్కఛత్రము క్రింద చేరుటకు అనువగు వాతావరణమును సృష్టించినది. ఈ ఉద్యమములను గూర్చి శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు సుందరమైన సమీక్షను చేసినారు.

శ్రీ రామానుజరావు గారు ఉత్తమ సాహిత్య సేవకులుగ ఆంధ్రలోకమునకు సుపరిచితులు. వారు తెలంగాణామున వివిధ రంగములలో, పాతికేండ్ల నుండి చేయుచున్న సేవ స్మరణీయమైనది. విషయమును సూటి గా, సుందరముగ చెప్పుట వారికి వెన్నతో అబ్బిన విద్య.

ఈ చిన్న పుస్తకములో మూడు ముఖ్య ఘట్టములు వివరింపబడినవి. మొదటిది హైదరాబాదు రాష్ట్రములో సాగిన విప్లవోద్యమాలు, స్వాతంత్రోద్యమాలు; రెండవది తెలంగాణాలో సాగింపబడిన రాజకీయ, సాంస్కృతి కోద్యమాలు; మూడవది ఆంధ్రజాతి ఏకీకరణకు మూలమైన విశాలాంధ్రోద్యమము. శ్రీ రామానుజరావు గారికి తెలంగాణా ఆంధ్రోద్యమముతో ప్రత్యక్ష సంబంధము,

సాంస్కృతికోద్యమము, విశాలాంధ్రోద్యమాలతో ప్రత్యక్ష సంబంధము కలదు. కావున వారి రచన ప్రామాణికమైన దనుటలో సందేహము లేదు.

మొదటి ఘట్టము విశేష పరిశ్రమ చేసి ఎక్కడెక్కడనో పడియున్న చారిత్రక పత్రముల కవిలెకట్టలను గాలించి సేకరించిన ఆధారాలతో వ్రాసినట్టిది. భారత జాతీయ మహాసభ అవతరించుటకు ముందే దక్కనులో 19 వ శతాబ్దారంభము నుండి బ్రిటిషు ప్రభుత్వముపై వ్యతిరేకో ద్యమాలు బయలుదేరినవి. హైదరాబాదు రాష్ట్రములోని ప్రజలు, జాగీర్దారులు, మౌల్వీలు, సైనికులు, పత్రికాధి పతులు విడివిడిగా సాగించిన ప్రతిఘటనోద్యమాలు దైవ ప్రాతికూల్యముచే విఫలమైనను భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో ఈ రాష్ట్రముగూడ సముచితపాత్రను నిర్వ హించి యుండెనను పరమసత్యమును చాటుచున్నవి.

వంగ, మహారాష్ట్రములలో వలెనే ఇచ్చటను విప్లవోద్య మాలు బయలుదేరి బ్రిటిష్ పాలకులను, వారి తొత్తులగు నవాబులను కల్లోలపరచినవి. నైజాం నిరంకుశ పాలన రాష్ట్రములోని బహుసంఖ్యాక ప్రజల భాషలను అణగ ద్రొక్కినది. రాజాదరణముగల ఉర్దూభాషలో వెలువడిన కొన్ని పత్రికలు ప్రభుత్వ పైశాచిక పాలనా పద్ధతులను తీవ్రముగ నిరసించినవి. తెలుగువారికి తెలియని ఈ పరమ సత్యాలను గ్రంథకర్త వివరించినారు.

మాతృభాషకు జరుగుచున్న అపకారమును సహింపలేని తెలుగువారిచే తెలంగాణములో ఆంధ్రోద్యమము అరం

ఖింపబడినది. ఇది రానురాను రాజకీయ, సాంస్కృతిక రూపములు ధరించి, రెండు పాయలైనది. ఆ పాయల వివిధ గతులును ఇందు రమణీయముగ వర్ణింపబడినవి. మూడవ ఘట్టము - విశాలాంధ్రోద్యమము. ఇది ఆంధ్ర దేశ చరిత్రలో ప్రధానమైనది. ఆంధ్రుల చిరకాలవాంఛిత మగు ఆంధ్రరాష్ట్ర మేర్పడినను అది సమగ్రతను పొందుటకు తెలంగాణా సంపూర్ణ సహకారము కావలసియుండెను. ఆ సమయమున గ్రంథకర్త స్వాయముగ నడుము బిగించి విశాలాంధ్రోద్యమ నౌకకు కర్ణధారులై విజయము సాధించుటకు తీవ్రకృషి చేసియుండిరి. ఇంగ్లీషువారి రాజ్యావిస్తరణ కాంక్షకు గురియై, ముక్కలైన ఆంధ్రభూమిని ఏకఖండ మొనరించుటకు తీవ్ర ప్రజోద్యమ మవసరమైయుండెను. ముక్కోటి ఆంధ్రుల ఐక్యతకు కారణమైన ఈ ఉద్యమము ఎట్లు తెలంగాణమున ఉద్భవించి, ఏ ప్రతిబంధకాలను అధిగమించి, ఏ యే దశలను పొంది ఫలసిద్ధిని గాంచెనో, ఆ సమగ్ర స్వరూపమును ప్రత్యక్ష సంబంధము గల గ్రంథకర్త కనులకు గట్టునట్లు చిత్రించినారు. ఉత్తమ చరిత్రకారునివలె శ్రీ రామానుజరావు గారు సరళ శైలిలో సత్యాంశములను వివరించినారు. కాయమున చిన్నదైనను విషయగౌరవముచే ఉన్నతమైన ఈ రచన ఆంధ్రలోకమునకు ఆదరణీయము కాగలదని విశ్వసించుచున్నాను.

గడియారం రామకృష్ణశర్మ

15-9-'64

హైద్రాబాదు ప్రజల స్వాతంత్ర్యోద్యమము

ఇంగ్లీషువారికి నైజాం లొంగుబాటు

క్రీస్తుశకము 1800 ప్రాంతమున భారతదేశములో ఇంగ్లీషు సామ్రాజ్యము స్థిరత్వము పొందినదని చెప్పవచ్చును. 1800 సంవత్సరమున అప్పటి గవర్నర్ జనరల్ స్వదేశీ సంస్థానాధీశ్వరులతో చేసుకొనిన ఒడంబడిక ప్రకారము నైజాం బ్రిటిష్‌వారికి సామంతుడయ్యెను. భారత దేశములో బ్రిటిష్‌వారి పరిపాలనను స్వదేశ సంస్థానాధీశ్వరులు శిరసావహించినప్పటికిని ప్రజలలో వారి యెడల సానుభూతి లేకపోవుటయే కాక వారిని తొలగించవలెనను తీవ్రమైన ఆకాంక్ష ప్రబలియుండెనని మన దేశములోని స్వాతంత్ర్యోద్యమము స్పష్టీకరించుచున్నది. ప్రజల ఆమోదము బ్రిటిషువారికి ఎన్నడును లభించియుండలేదు.

ప్రజల తిరుగుబాటు

ముఖ్యముగా బ్రిటిష్‌వారిని తొలగించుటకై మన దేశమునందలి అన్ని రాష్ట్రాలలో విప్లవ ఉద్యమాలు బయలుదేరిన సత్యము చాలా ప్రధానమైనది. ఈ విప్లవోద్యమాల చరిత్ర రక్తాంకితమై, మహోజ్జ్వలమై, దేశభక్తి ప్రపూరితమై, త్యాగశోభితమై, ఉదాత్తమై విలసిల్లుచున్నది. అన్ని రాష్ట్రాలలో వలెనే నాటి హైద్రాబాదు రాష్ట్రములో బ్రిటిషు పరిపాలనకు వ్యతిరేకముగా విప్లవాలు బయలుదేరినవి.

ప్రతిఘటించిన మొట్టమొదటి సంఘటన

1803 వ సంవత్సరమున ఇంగ్లీషువారికిని, మహారాష్ట్రులకును యుద్ధము జరిగినది. నైజాం ఇంగ్లీషువారికి సామంతుడై యుండెను.

అప్పుడు మహిపత్‌రాయ్ అను ప్రముఖుడు నైజాం ఏలుబడిక్రింద బీరారు రాష్ట్రమునకు గవర్నర్‌గా నుండెను. ఇప్పటికిని ఈయన వంశమువారు హైద్రాబాదులో ప్రముఖులై యున్నారు. అప్పటి నైజాం మహారాష్ట్రులకు వ్యతిరేకముగా ఇంగ్లీషువారి పక్షమున వెళ్ళి పోరాడవలసినదని రాజా మహిపత్‌రాయ్‌ను ఆజ్ఞాపించెను. కాని ఆయన ఉద్దేశపూర్వకముగా సహకరించలేదు. దానిమీద నైజాంకు, అయన ప్రధానులకు మహిపత్‌రాయ్‌పైన ఆగ్రహము కలిగినది. అప్పుడు నైజాంకు మీర్‌ఆలం ప్రధానమంత్రిగా నుండెను. ఇంగ్లీషు రెసిడెంటు మరియు నైజాం ప్రధాని మీర్‌ఆలం ఉభయులు మహిపత్‌రాయ్ నడవడికి కోపించి,మహిపత్‌రాయ్‌ను 1804 లో ఉద్యోగము నుండి తొలగించిరి. అప్పుడు ఆయన షోలాపూర్ వెళ్ళి తిరుగుబాటు గావించెను. అందుచేత మహిపత్‌రాయ్‌ను అణచివేయుటకై 1806 వ సంవత్సరమున నైజాం సైన్యాలు పంపబడెను. కాని యీ సైన్యాలను మహిపత్‌రాయ్ ఓడించి తరిమివేసెను. తరువాత ఇంగ్లీషువారి సైన్యాలు వెళ్ళి మహిపత్‌రాయ్‌ను ఓడించెను. ఈ ఓటమి ఫలితముగా మహిపత్‌రాయ్ ఇందూరు సంస్థానాధిపతి హోల్కారును ఆశ్రయించు నిమిత్తము పలాయనమై వెళ్ళెను. మార్గమధ్యమున మిక్కిలి దీన పరిస్థితిలో మహిపత్‌రాయ్ మరణించెను. ఇది హైద్రాబాద్ రాష్ట్రములో ఇంగ్లీషు పరిపాలనను ప్రతిఘటించిన మొట్టమొదటి సంఘటన.

భేదోపాయము

1808 వ సంవత్సరమున బొలారంలోని బ్రిటిష్ సైన్యాలను ఇంగ్లీషు వారికి వ్యతిరేకముగా తమవైపు త్రిప్పుకొనుటకు కొందరు హైద్రాబాదు జాగీర్దారులు ప్రయత్నించిరి. అందుకు వారు హైద్రాబాదు ప్రభుత్వముచేత శిక్షింపబడిరి. ఇట్లు శిక్షింపబడిన వారిలో నూరుల్-ఉమ్రా రావు రంభా సింబాల్కర్ అను ఇరువురు జాగీర్దారులు ముఖ్యులు.

ఈ ఉభయులను తమ జాగీరు గ్రామానికి వెళ్ళి అక్కడ నుండి కదల వద్దని అప్పటి ప్రభుత్వము ఆజ్ఞాపించెను.

రోహిలాల సాహసము

1817 వ సంవత్సరమున మూడవ మహారాష్ట్ర యుద్ధము జరిగినది. ఇది భారతదేశ చరిత్రలో చెప్పదగిన యుద్ధము. ఈ యుద్ధములో బ్రిటిషు వారికి సహాయముగా పోరాడవలసినదని నైజాం ఆదేశింపబడెను. అందు చేత నైజాం సైన్యాలు యుద్ధానికి పంపబడెను. కాని నైజాం సైన్యము లోని కొందరు రోహిలాలు మహారాష్ట్రులకు వ్యతిరేకముగా పోరాడుటకు నిరాకరించిరి. అప్పుడు వారు ఉద్యోగాల నుండి నైజాంచేత తొలగింప బడిరి. ఆ విధముగా తొలగింపబడిన రోహిలాలకు సర్దార్ ఖాన్ కోటేజాయి అను ముఖ్యుడు నాయకత్వము వహించి, పూనాకు వెళ్ళి పేష్వాలతో కలిసి, బ్రిటిషు వారికి వ్యతిరేకముగా పోరాడుచు యుద్ధరంగమున మరణించెను. ఆయన మరణానికి హైద్రాబాదు నగరములోని ముషీరాబాదు, చెంచల్ గూడా ప్రాంతంలోని ప్రతి రోహిలా కుటుంబము శోకించినట్లు ఆధారములు కలవు.

విఫలయత్నము - కర్నూలు పతనము

1839 వ సంవత్సరమున ఉత్తర భారతమున వహాబీ ఉద్యమము ప్రారంభమయ్యెను. ఇది బ్రిటిషు పరిపాలనకు వ్యతిరేకముగా ప్రారంభింప బడిన ఉద్యమము. ఈ ఉద్యమ నాయకులలో ఒకరైన మౌల్వీ సలీం హైద్రాబాదు నగరానికి వచ్చి, ఇక్కడ బ్రిటిషువారికి వ్యతిరేకముగా ఒక విప్లవోద్యమము సాగించెను. అప్పుడు హైద్రాబాదుకు నిజాంగా నుండిన నాసిరుద్దౌలాను సింహాసనము నుండి దింపివేసి, ఆయన సోదరుడైన ముబారిజుద్దౌలాకు రాజ్యము అప్పగించి, బొలారంలోని సైన్యమును తమ

అధీనము చేసుకొనవలెనని ఈ విప్లవకారులు ఉద్దేశించిరి. ఇందుకొరకై వారు కర్నూలు నవాబుతో గూడ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిరి. కర్నూలు నవాబు ఒక లక్షరూపాయల ఆయుధ సామగ్రిని సేకరించి పెట్టెను. బ్రిటిషు పరిపాలనకు ఎదురుతిరిగి బ్రిటిషు వారిని హత్యచేయుటకు ఈ విప్లవకారులు ఏర్పాటు చేసుకొనిరి. కాని యీ ఏర్పాటు రహస్యాలు బయల్పడి, ముబారిజుద్దౌలాతోపాటు ఆయన అనుయాయులు నిర్బంధింప బడిరి. కర్నూలు నవాబుతో యీ సందర్భమున రెండు రోజులు యుద్ధము కూడ జరిగినది. యుద్ధములో కర్నూలు నవాబు ఓడింపబడి, కర్నూలు నగరము స్వాధీనము చేసుకోబడెను. అప్పుడు కర్నూలు నవాబుగా నుండిన గులాం రసూల్‌ఖాన్, యుద్ధములో ఓడింపబడిన తరువాత మద్రాసు పంపివేయబడగా, మార్గ మధ్యమున హత్య గావింపబడెను. హైద్రాబాదు ప్రభుత్వము ఇంగ్లీషు మరియు నైజాం అధికారులతో కూడిన ఒక కమీషన్ నెలకొల్పి, ముబారిజుద్దౌలా మరియు ఆయన అనుయాయుల నేరమును విచారణ గావించెను. ఈ విచారణ ఫలితముగా మౌల్వీ సలీం మరియు ఆయన అనుచరులకు 18 సంవత్సరాల కఠిన శిక్ష విధింపబడెను. రాజవంశీకుడైన ముబారిజుద్దౌలా గోలకొండలో బంధింపబడెను. ఆయన యీ బంధనములోనే 1854 సంవత్సరమున మరణించెను.

'1857' ప్రభావము-తీవ్రమైన సంచలనము

1856 వ సంవత్సరమున ఔరంగాబాదులోని అరబ్బులు తిరుగుబాటు లేవదీసిరి. ఈ తిరుగుబాటులో బ్రిటిష్‌వారు ప్రాణాలను కోలుపోయిరి. చాల కష్టముమీద ఈ తిరుగుబాటు అణచివేయబడెను. 1857 వ సంవత్స మున ఉత్తరదేశములో ప్రజలు తిరుగుబాటు చేసిరను వార్త తెలియగానే హైద్రాబాదులో కూడా తీవ్రమైన అలజడి చెలరేగెను. ఔరంగాబాదు లోని దేశీయ సైన్యము ఎదురు తిరిగెను. తరువాత యీ సైన్యము

అణచివేయబడి తొమ్మిదిమందికి ఉరిశిక్ష యీయబడెను. ఇందులో కొంత మంది దేశీయ సైనికులు ఔరంగాబాదు సైన్యమునుండి తప్పించుకొని హైద్రాబాదుకు వచ్చిరి. అప్పుడు హైద్రాబాదుకు దివానుగా (ప్రధాన మంత్రి) నుండిన మొదటి సాలార్జంగ్ వీరిని బంధించి, ఇంగ్లీషువారి ప్రతినిధియైన రెసిడెంటుకు అప్పగించెను. హైద్రాబాదు పట్టణములోకూడ 1857 సంవత్సరమున తీవ్రమైన అలజడి చెలరేగెను. ఇంగ్లీషు వారిపైన తిరుగుబాటు చేయవలసినదని ప్రజలను కోరుచు కరపత్రాలు పంచిపెట్ట బడెను. కాగితాలు గోడలమీద అంటివేయబడెను. అప్పటి దివాన్ సాలార్జంగ్ గట్టిరక్షణ యేర్పాటులు గావించెను. కాని 1857 సంవత్సరము 17 వ జూలై నాడు బేగంబజారులోని నూర్లకొద్ది రోహిలాలు తుర్రెబాజ్ ఖాన్ మౌల్వీ అల్లావుద్దీన్ అను దేశభక్తుల నాయకత్వమున రెసిడెంటుమీద దాడి చేసిరి. అప్పుడు సుమారు రెండుగంటలసేపు కాల్పులు జరిగినవి. ఇరువదియైదు మంది చనిపోయిన తరువాత రోహిలాలు తిరోగమించిరి. తుర్రెబాజ్ ఖాన్ అరెస్టు చేయబడెను. తప్పించు కొనిపోవ ప్రయత్నం చేయగా అయనను పోలీసులు తూపురాన్ గ్రామము వద్ద కాల్చి చంపిరి. మౌల్వీ అల్లావుద్దీన్ కూడ అరెస్టు చేయబడి, అండమాన్ దీవులకు యావజ్జీవ ద్వీపాంతరవాస శిక్షమీద పంపబడెను. అక్కడ ఆయన 1884 వ సంవత్సరమున మరణించెను. రాష్ట్రములోని ఇతర ప్రాంతాలలో కూడ అలజడులు చెలరేగెను. రాయెరాయాన్ సంస్థానోద్యోగియైన సోనాజి పంత్ 1857 జనవరి నెలలో ఉత్తర దేశములోకి నానాసాహెబ్ పేష్వా కొరక లేఖ వ్రాసెను. అందులో దక్షిణ దేశములో తిరుగుబాటుకు తగిన యేర్పాటులు చేయవలెనని కోరెను.

నానాసాహెబ్ నాయకత్వము

బీదర్ జిల్లాలోని నర్ఖేడ్ అను గ్రామము పట్వారీయైన రంగారావు ద్వారా యీ లేఖ నానాసాహెబ్‌కు పంపబడెను. అప్పుడు నానాసాహెబ్

కాన్పూరు సమీపము నందలి బేతూరులో నుండెను. అక్కడ ఆయన యీ ఉత్తరము అందుకొని తిరిగి అదే రంగారావు ద్వారా హైదరాబాదులోని ముఖ్యులైన సోనాజిపంత్, గులాబ్ ఖాన్ (రోహిలాముఖ్యుడు), సఫ్దరుద్దౌలా (రావు రంభా నింబాల్కర్ ఆశ్రితుడు) మొదలైనవారికి ఉత్తరాలు వ్రాసెను. రంగారావు దక్కన్‌కు తిరిగివచ్చి నాందేడుజిల్లా దేగ్లూరు తాలూకాలోని కౌలాస్‌రాజా అయిన రాజా దీప్‌సింగ్‌ను కలుసుకొనెను. సఫ్దరుద్దౌలా కూడ నానాసాహెబ్‌తో సహకరించగలనని వాగ్దానము చేయుచు జాబు వ్రాసెను. రాజా దీప్‌సింగ్ 800 సైనికులను సిద్ధము చేసుకొని, బ్రిటిష్‌వారిని హతమార్చి నాగపూరుకు వెళ్ళవలెనని నిశ్చయించుకొనెను. అయితే యీ ప్రయత్నాలు తెలుసుకోబడి రాజా దీప్ సింగ్, సఫ్దరుద్దౌలా, రంగారావులు అరెస్టు చేయబడిరి. సోనాజి 1857 ఫిబ్రవరి నెలలో మరణించెను. కడమవారు విచారణ చేయబడిరి. రాజా దీప్‌సింగ్ జాగీరును ప్రభుత్వము స్వాధీనము చేసుకొని, ఆయనను మూడు సంవత్సరాలు నిర్బంధించెను. సఫ్దరుద్దౌలా స్థిరచరాస్తులు జప్తీ చేయబడి, ఆయనకు యావజ్జీవ నిర్బంధశిక్ష విధింపబడెను. రంగారావు ప్రత్యేకముగా బ్రిటిష్‌వారిచే అల్వాల్‌లో విచారణ చేయబడి, మరణశిక్షకు గురిచేయబడెను.

సంకుల సమరము

1858 లో పైజాపూరుకు చెందిన గోవిందరావు దేశపాండే ఔరంగాబాదులో 2000 భిల్లులతో కూడిన సైన్యము సమకూర్చుకొని, బ్రిటిషువారిపై తిరుగుబాటు చేసెను. క్యాప్టెన్ పెడ్లర్ నాయకత్వమున ఇంగ్లీషు సైన్యానికి ఈ భిల్లు సైన్యానికి మధ్య సంకుల సమరం జరిగెను. ఈ యుద్ధములో 40 మంది భిల్లులు మరణించిరి. చాలమంది నిర్బంధింపబడిరి. గోవిందరావు పరిస్థితి ఏమైనదో తెలుపు వివరాలు దొరకలేదు.

నానాసాహెబ్ పేష్వా సేనానాయకుడైన తాంతియాతోపె రోహిలా సైన్యముతో అజంతా పట్టణములో ప్రవేశించి, పట్టణమును స్వాధీనము చేసుకొని కొన్ని రోజులు తన స్వాధీనములో నుంచుకొనెను. తరువాత ఘోర యుద్ధము జరిగి, బ్రిటిషు సైన్యముచే ఓడింపబడెను. రోహిలాలు అనేకులు బస్మత్ తాలూకాకు వెళ్ళిపోయిరి. ఫర్బనీజిల్లా బస్మత్ తాలూకా లోని ఛౌలా జాగీర్దార్ అయిన పీర్జాదా ఈ రోహిలాలను కలుసుకొనెను. అప్పుడు వారందరు బ్రిటిషువారితో పోరాడిరి. చాలామంది ఇంగ్లీషువారు యీ యుద్ధములో హతమార్చబడిన తరువాత, ఈ సైన్యము అణచివేయ బడి, రోహిలాలు నామావశేషులు గావించబడి, జాగీర్దారు పీర్జాదా బంధింప బడి, యావజ్జీవ నిర్బంధశిక్ష అనుభవించెను. 1858 సంవత్సరము ఫిబ్రవరి నెలలో గుల్బర్గా జిల్లాలోని షోలాపూర్ రాజు అయిన వేంకటప్ప నాయక్ బ్రిటిషువారి మీద తిరుగుబాటు చేసెను. తీవ్ర సంఘర్షణ తరు వాత, ఆయన ఓడింపబడి, నిర్బంధింపబడి, మద్రాస్‌కు పంపివేయబడు చుండగా మార్గమధ్యమున హైదరాబాదు పట్టణ సమీపమునందు అంబర్ పేట వద్ద ఆయన ఆత్మహత్య గావించుకొనెను.

వీరుడు భీమ్‌రావ్

1858 జూన్ నెలలో రాయచూర్‌లో భీమ్‌రావు దేశాయి అను వీరుడు ఒక సైన్యము సమకూర్చుకొని, కొప్పల్ కోటను స్వాధీనము చేసు కొనెను. తరువాత ఇంగ్లీషు సైన్యాలు వచ్చి ఆయనమీద దాడి చేసెను. యుద్ధములో భీమ్‌రావు దేశాయితోపాటు నూటయేబదిమంది సైనికులు మరణించిరి. మిగిలినవారు నిర్బంధింపబడి మరణశిక్షకు గురియైరి.

రహస్య కార్యకలాపాలు

ఆ రోజులలో నానాసాహెబ్ పేష్వా, తాంతియాతోపేల వార్తాహరులు గూఢచారులు చాలమంది హైదరాబాదు రాష్ట్రములో సంచరించిరి. ఇంతకు

ముందు రంగారావు పట్వారిని గూర్చి ప్రస్తావించినాను. ఇంకొక బ్రాహ్మ ణుడు తాంతియాతోపే వద్దనుండి షోరాపూర్ రాజాకు సందేశము తీసి కొనిపోవుచుండగా, గుర్తింపబడి నిర్బంధింపబడి మరణశిక్ష పాలయ్యెను. నానాసాహెబ్ పేష్వా బంధువైన రావుసాహెబ్ సైన్యమును సమకూర్చు కొనుటకు దక్కన్‌కు వచ్చెను. నిర్మల జాగీర్దార్ అయిన వెంకట్రావుకు ఆయన కొన్నాళ్ళు అతిథిగా నుండెను. తరువాత ఆయన హైద్రాబాదు వచ్చెను. కాని ఒక ఇంగ్లీషు సైనికుడు ఆయనను వెంటాడగా తప్పించు కొనిపోయెను. తరువాత యీ రావు సాహెబ్ పేష్వా ఆగ్రావద్ద నిర్బం ధింపబడి, మరణశిక్షకు గురియయ్యెను. రావుసాహెబ్ పేష్వాకు అతిథ్య మిచ్చిన నేరమునకై, వేంకట్రావు జాగీరును ప్రభుత్వము స్వాధీనము చేసి కొనెను.

రాంజీ గోండు

ఆదిలాబాదు జిల్లాలోని గోండులు కూడ ఇంగ్లీషువారికి ఎదురు తిరిగిరి. వారి నాయకుడు రాంజీ గోండు. ఉట్నూరు తాలూకాలో గోండు లకు ఇంగ్లీషువారికి మధ్య యుద్ధము జరిగి గోండులు పరాజితులైరి. రాంజీ గోండు నిర్బంధితుడై నిర్మల్‌కు తీసికొనిరాబడి, అక్కడ ఒక చెట్టుకు ఉరి వేయబడి చంపబడెను. ఈనాటికిని ఆ చెట్టు నిర్మలలో నున్నది. దానిని రాంజీ గోండు చెట్టు అని చెప్పెదరు.

గడీ కైవసము

1848 సంవత్సరమున ఇంగ్లీషువారు సతారా సంస్థానమును స్వాధీ నము గావించుకొనిరి. తరువాత 1858-1867 సంవత్సరాలమధ్య చాల మంది సతారాప్రజలు హైద్రాబాదుకు వచ్చి ఔరంగాబాదు, బీదర్, బీడ్ జిల్లాలలో అలజడులను చెలరేగజేసిరి. 1867 సంవత్సరములో జంగ్

బహద్దర్ అను పేరు గల రాంరావు అను యోధుడు కొన్ని నూర్ల మందితో కూడిన సైన్యమును సిద్ధము చేసుకొని, అష్టీవద్ద గల గడీని స్వాధీనము చేసుకొని తన జండాను ప్రతిష్ఠించెను. తిరిగి సతారా జిల్లాను బ్రిటిష్‌వారినుండి తీసికొని స్వాధీనము చేసికొనుట తన ఉద్దేశమని ఆయన వెల్లడి చేసెను. తరువాత 1867 లో రాంరావు నిర్బంధింపబడి, అండమాను దీవులకు పంపబడి, యావజ్జీవ ద్వీపాంతరశిక్ష విధింపబడెను. ఈ వివరాలవలన కొన్ని సంగతులు స్పష్టమగుచున్నవి.

1. అన్ని జిల్లాలలో స్వాతంత్ర్యోద్యమము వ్యాప్తిజెంది అభివృద్ధి చెందెను. ఇంగ్లీషు ప్రభుత్వమునకు వ్యతిరేకముగా తిరుగుబాటులు చెలరేగినవి.

2. నూర్లమంది చంపబడిరి.

3. వేలకొద్ది జనులు నిర్బంధములో నుంచబడిరి.

4. డజన్ల వీరులు అండమాన్ దీవులకు పంపబడిరి.

5. లక్షల రూపాయల ఆస్తి జప్తుచేసుకొనబడెను.

కట్టుదిట్టాలు కుప్ప కూలిపోయినవి

ఇందువలన సాలార్జంగు చేసిన యేర్పాటుల ఫలితముగా హైద్రాబాదులో యెటువంటి అల్లరులు చెలరేగలేదనుసంగతి సత్యము కాదని స్పష్టమగుచున్నది. 1857 సంవత్సరము తరువాత నైజాం రాజభవనపు ప్రాంగణములో అప్పుడు ఇంగ్లండు ప్రభుత్వ ప్రతినిధిగా నుండిన రెసిడెంట్ డేవిడ్‌సన్‌ను హత్య చేయుటకు ప్రయత్నము జరిగియుండెను. 1860 వ సంవత్సరము తరువాత ఇంగ్లీషు వారిని పారద్రోలుటకు మరి కొన్ని ప్రయత్నాలు జరిగినవి. మహబూబ్ నగరం జిల్లాలో పండుగ శాయన్న అను యోధుడు తెల్లదొరనుచంపాలె అను నినాదము లేవదీసి

తిరుగుబాటు చేసియుండెను. తరువాత యితనికి మరణశిక్ష విధించుట జరిగినది.

చారిత్రక సత్యము

నర్మదానదికి దక్షిణాన మన దేశములో 1857 వ సంవత్సరమున యెటువంటి అలజడులు చెలరేగక పరిస్థితి ప్రశాంతముగ నుండెనని కొందరు చెప్పుచుందురు. కాని ఇది సరికాదు. 1857 వ సంవత్సరముననే కాక అంతకుముందు కూడ ఈ ప్రాంతమున స్వాతంత్ర్యోద్యమాలు విజృంభించి యుండెను. చరిత్ర ఈ సత్యమును ఋజువు చేయుచున్నది. 1800 నుండి 1857 వరకు ఈ ప్రాంతమున పరదేశ పరిపాలనకు వ్యతిరేకముగ ఎన్నియో తిరుగుబాట్లు జరిగియుండెను. ఈ ఘట్టము మన స్వాతంత్ర్య సమరదశ యొక్క మొదటిదశ; రెండవదశ 1857 నుండి ప్రారంభమై 1885 న ముగిసినది.

ఎవరికిని తీసిపోలేదు

1857 నుండి 1859 వరకు అనగా రెండు సంవత్సరాలు పూర్తిగా హైదరాబాదు నాయకులు తాంత్యాతోపేతో సన్నిహిత సంబధాలు కలిగియుండిరి. ఈ కాలమున విదేశ పరిపాలనను తుదముట్టించుటకు జరిగిన మహాప్రయత్నాలలో అసంఖ్యాకులు పాల్గొనియుండిరి. ఎన్నియో నూర్లమంది చెరసాలలో నిర్బంధింపబడిరి. లక్షల రూపాయల విలువగల ఆస్తి జప్తి చేయబడియుండెను. ఈ విధముగా 1857 నాటి స్వాతంత్ర్య సంగ్రామమున హైదరాబాదు సంస్థాన ప్రజలు తమ వంతును పూర్తిగా పంచుకొనియుండిరి. ఇతర రాష్ట్రాల వారికి ఈ విషయమున ఈ ప్రాంత ప్రజలు ఏ మాత్రమును తీసిపోలేదు. చిత్రమేమనగా, 1857 వ సంవత్సరమున ఇంగ్లీషు వారికి పరమ విశ్వాస పాత్రుడుగా నుండిన సాలార్జంగ్,

తరువాత కొన్ని సంవత్సరాలకే ఇంగ్లీషువారి అయిష్టతకు పాత్రుడయ్యేను. బీరార్ సమస్యపైన సాలార్‌జంగ్ ఇంగ్లీషు వారి క్రోధమునకు గురి అయ్యేను. ఆనాడు లార్డ్ లిట్టన్ సాలార్‌జంగ్‌ను గూర్చి వ్రాయుచు, ఈయన వలన బ్రిటిష్ సామ్రాజ్యమునకు ప్రమాదము కలదని పేర్కొనుట ఇందుకు నిదర్శనము.

మేధావుల దోహదము

1857 లో జరిగిన స్వాతంత్ర్య సంగ్రామము దేశీయులలో కొంత మంది ప్రతిబంధముగా నిలవకుండినచో మన దేశ చరిత్రనే మార్చివేసెడి దని నిస్సందేహముగా చెప్పవచ్చును. ముఖ్యముగా ఆనాడు హైదరాబాదు ప్రధాన మంత్రిగా నుండిన సాలార్జంగ్ ఇంగ్లీషు వారికి అండగా నిలిచి స్వాతంత్ర్యోద్యమాలను అణచడానికి తోడ్పడి మన దేశ చరిత్రలో తన కీర్తిని శాశ్వతముగా కళంకము చేసికొనినాడు. సాలార్జంగ్ ఒక వైపున బ్రిటిష్ వారిని బలపరచుచుండగా ప్రజలు వారికి వ్యతిరేకముగా పనిచేసిన సత్యము గమనించ దగియున్నది. ముఖ్యముగా పత్రికా సంపాదకులు ప్రజలలో చైతన్యము కలిగించుటకు విశేషముగా కృషి కావించి యుండిరి. స్వాతంత్ర్యోద్యమము యొక్క రెండవ దశయందు పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన మేధావులు స్థానిక స్వాతంత్ర్యోద్యమాలకు మంచి దోహదము కావించినారు. వీరిలో బెంగాలు నుండి వచ్చిన అఘోరనాథ చటోపాధ్యాయ, మద్రాసు నుండి వచ్చిన ముల్లాఅబ్దుల్ ఖయూమ్, రామచంద్ర పిళ్ళై ఢిల్లీ నుంచి వచ్చిన సయ్యద్ అఖిల్ అను పత్రికా రచయిత, ఇటావా నుండి వచ్చిన మొహిబ్ హుసేన్ యీ స్వాతంత్ర్యోద్యమాలలో పాల్గొని యుండిరి. 1879 లో జమాలుద్దీన్ అఫ్ఘన్ అను ఆసియా సమైక్యవాది హైదరాబాదుకు వచ్చి ఇక్కడి వారిలో మధ్యప్రాచ్య రాజకీయాలయందు అభిరుచి కల్గించినాడు. తత్ఫలితముగా ఇక్కడివారిలో మధ్యప్రాచ్యమున ఇంగ్లీషువారు అనుసరించుచున్న విధానాల పట్ల అసంతృప్తి ఏర్పడినది.

హైద్రాబాదు సంస్థాన ప్రభుత్వము ఇంగ్లీషువారి దేశీయ, విదేశీయ విధానాలను బలపర్చుచుండగా హైదరాబాదు ప్రజలు వారి దేశీయ విదేశీయ విధానాలను నిరసించిరి. పత్రికలు తీవ్ర విమర్శలు గావించినవి. 1883 వ సంవత్సరమున అఘోరనాథ చటోపాధ్యాయ అరెస్టు జరిగినది. ఈ అరెస్టు చట్టబద్ధమైన ఆందోళనకు మార్గదర్శకమైనది. 1885 లో భారత జాతీయ కాంగ్రెసు స్థాపన జరిగినది. జాతీయ కాంగ్రెస్ స్థాపనను ప్రభుత్వ ప్రతినిధులుగా మొహసినుల్ ముల్క్ మొదలగువారు వ్యతిరేకించగా ప్రజాప్రతినిధులైన అఘోరనాథ చటోపాధ్యాయ, ముల్లా అబ్దుల్ ఖయామ్ మొహీబ్ హుసేను, రామచంద్ర పిళ్లై మొదలగువారు హర్షించిరి. 1883 కు ముందు అనగా అఘోరనాథ చటోపాధ్యాయ అరెస్టుకు ముందు వచ్చిన ఉద్యమములన్నియును హింసాత్మకమైనవి. 1883 నుండి చట్టబద్ధమైన ఆందోళనాయుగము ప్రారంభమగుచున్నది. కావుననే 1857 నుండి 1883 వరకు గల కాలమును మనము రెండవ దశగా స్వీకరించవచ్చును.

నైజాం ప్రాంతాల అప్పగింత పొరుగువారితో సంబంధాలు

1853 వ సంవత్సరమున అనగా 1857 కు నాలుగు సంవత్సరాలకు ముందు ఈస్టు ఇండియా కంపెనీకి నైజాంకు మధ్య ఒక ఒడంబడిక జరిగినది. ఈ ఒడంబడికవలన నైజాలకంటింజెట్‌మీద ఇంగ్లీషువారు చేసిన ఖర్చులకు బదులుగా బీరార్, ఉస్మానాబాదు, రాయచూర్ జిల్లాలను ఇంగ్లీషువారికి ప్రత్యేకించుట జరిగినది. ఇది హైదరాబాదులోని అన్ని తరగతుల ప్రజలకు అసంతృప్తిని కలిగించినది. అసలు 1800 సంవత్సరమునుండియే ఇంగ్లీషు వ్యతిరేకభావాలు హైదరాబాదు ప్రజలలో ప్రబలముగా నుండెను హైదరాబాదు ప్రజలకు దేశములోని ఇతరప్రాంతాల ప్రజలతో సన్నిహితసంబంధాలు ఉండెను. హైదరాబాదు నగరానికి వివిధ రాష్ట్రాల ప్రజల రాకపోకలు చురుకుగా జరుగుచుండెను. అరబ్బులు అధిక

సంఖ్యాకులుగావచ్చి నైజాము ప్రభుత్వ ఉద్యోగాలలో చేరిరి. రోహిలాలు, అఫ్ఘన్‌లు కూడా దక్కనుకు ఎక్కువ సంఖ్యలో వచ్చుచుండిరి. పంజాబు నుండి సిక్కులను చాలా మందిని రాజా చందూలాల్ పిలిపించియుండెను. ఈ విధముగా ఇతర రాష్ట్రాల స్వాతంత్రోద్యమాలతో హైదరాబాదు ప్రజలు గట్టి సంబంధాలు కలిగియుండిరి. ఇటువంటి పరిస్థితిలో సాలార్జంగ్ హైదరాబాదు ప్రధాని అయ్యెను.

ప్రజల విజృంభణ

1857 వ సంవత్సరమున ఉత్తరదేశములో చెలరేగిన స్వాతంత్ర్యోద్యమాల వార్తలు హైదరాబాదుకు చాల తొందరగా చేరుచుండెను. హైదరాబాదులో అప్పటివరకే ప్రబలముగా నుండిన ఇంగ్లీషు వ్యతిరేక భావాలు మరింత విజృంభించినవి. 17 వ జూలై 1857 నాడు మట్ట మధ్యాహ్నము అయిదువేల ప్రజలు హైదరాబాదు రెసిడెన్సీమీద దాడి గావించిరి. వీరికి తుర్రెబాజ్ ఖాన్ అను వీరుడు నాయకత్వము వహించెను. ఇంగ్లీషు సైనికులు ఎక్కువ క్రమశిక్షణ కలిగి యున్నందువలనను, ఎక్కువ నిశితమైన ఆయుధాలు కలిగి యున్నందునను యీ దాడి విఫలమయ్యెను. ఇంగ్లీషువారి ఆయుధాలకు గురియై యీ దాడి జరిపినవారిలో చాలమంది మరణించిరి. ఈ దాడిలో మతవిభేదాలను పాటించక హిందువులు, ముస్లిములు పాల్గొనియుండిరి. ఇది మన దేశచరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన వీరగాథ.

మౌల్వీల ప్రోత్సాహము

విద్వాంసులైన మౌల్వీలు కొందరు ఆనాడు యీ ఉద్యమాలను ప్రోత్సహించి వీరికి నాయకత్వము వహించిరి. వీరిలో మౌల్వీ అల్లాఉద్దీన్ ప్రముఖుడు. ఆయన మక్కా మసీదులో మాట్లాడుచు, ఇంగ్లీషువారిని బల

పరచినవారు, ఇంగ్లీషు ప్రభుత్వము నిలుచుటకు సహాయము చేసినవారు ఇస్లామ్ మతమునకు శత్రువులనియు, ఇస్లామ్ ద్రోహులుగా పరిగణింప బడగలరనియు ఉద్ఘాటించెను. మౌల్వీలతోపాటు జాగీర్దార్లు మొదలగు ఉన్నత వంశీయులు కూడ యీ ఉద్యమాలను బలపరచిరి. వీరిలో షంసుల్ ఉమ్రా కొడుకు ఇఫ్తిఖారుల్ ముల్కును పేర్కొనవలసి యున్నది. ఈ విధముగా జాగీర్దార్లు మొదలైన ఉన్నత శ్రేణివారు రాజకీయమయిన మార్పును కోరిరి. ప్రజల ఉద్యమాలకు కొందరు జాగీర్దారుల బలము లభించియుండెను. వీరిని అదుపులో పెట్టుట ఆనాటి మంత్రికిగాని నైజాం దర్బారుకుగాని సాధ్యముకాని పనియని కర్నల్ డేవిడ్‌సన్ వ్రాసినాడు. 1857 నాటి స్వాతంత్రోద్యమాలకు నాయకత్వము వహించిన తుర్రెబాజ్‌ఖాన్ ఏదో విధముగా తప్పించుకొనిపోయెను. మౌల్వీ అల్లా ఉద్దీన్ ద్వీపాంతరవాస శిక్షమీద అండమాన్ దీవులకు పంపబడెను.

ఆంగ్లేయ సేనాని అపజయం-వెంకటప్పనాయక్ తొందరపాటు

షోలాపూర్ లోని రాజా వెంకటప్పనాయక్ అనాటి స్వాతంత్ర్య యోధులలో మరొక ముఖ్యుడు. రాజకీయ స్వాతంత్ర్యము ఆయన ఆశయమైయుండెను. పెద్ద సైన్యమును సమీకరించి ఉండెను. ఇది ఇంగ్లీషు వారికి అనుమానము కలుగజేసినది. ఈ సైన్యమును అణచివేయుటకు 1858వ సంవత్సరమున ఇంగ్లీషువారు తమ బలమును పంపగా, కర్నల్ న్యూబెరి అను ఇంగ్లీషు సేనానాయకుడు రోహిలాలతో సంఘర్షణయందు షోలాపూర్‌పద్ద చంపబడెను. తరువాత రాజా వెంకటప్పనాయక్ తొందరపడి హైదరాబాదు చేరెను. హైదరాబాద్‌లో ఆయనను ఇంగ్లీషు రెసిడెంటుకు పట్టి యిచ్చుట జరిగినది. ఈయన విచారణ చేయబడి యావజ్జీవ శిక్షకు గురిచేయబడెను. కొన్ని సంవత్సరాలు నిర్బంధములో నుండి ఈయన తుపాకితో ఆత్మహత్య చేసుకొనెను. వెంకటప్పనాయక్ విచారణ

వలన మిరాజ్, కొల్హాపూర్, సర్గుంద్, కొబ్బల్, రాయచూర్, షోలాపూర్ లలో విప్లవోద్యమాలు చెలరేగినట్లు వెల్లడి యగుచున్నది.

వీరమరణము

భీమ్‌రావ్‌దేశాయి అను యోధుడు కొబ్బల్ దుర్గమును స్వాధీనము గావించుకొని, దానిని తన బలమునకు కేంద్రముగా చేసికొనెను. ఇంగ్లీషు వారు ఈ దుర్గమును స్వాధీనము చేసుకొనుటకై దాడి చేసిరి. అప్పుడు జరిగిన యుద్ధములో భీమరావ్ దేశాయి మరియు ఆయన కుడిభుజమైన పెంచన్‌గౌడ్ వీరమరణము పొందిరి. ఆ కాలమున తాతియాతోపే పేరు ఇంగ్లీషువారికి సింహస్వప్నముగా నుండెను. తాంతియాతోపె వార్తాహరులు చాలామంది హైదరాబాదుకు వచ్చుచుండిరి. గులామ్ హుసేన్ అను బస్మత్‌నగర్ జాగీర్దార్ ఆనాటి యోధులలో పేర్కొనదగినవాడు. రాజా రాయ్‌రాయాన్ జాగీరులో దఫ్తర్‌దార్‌గా నుండిన సోనాజీపండిత్ 1857 ఫిబ్రవరి నెలలో నానాసాహెబ్ పేష్వాకు రంగారావు పాగె ద్వారా ఒక ఉత్తరమును పంపియుండెను. ఈ విధముగా దేశమంతటను స్వాతంత్ర్య భావాలు తీవ్రముగా ప్రబలియుండెను.

దర్బారు ఈవల జహంగీర్‌ఖాన్ ధైర్యము

1859 వ సంవత్సరము మార్చి నెల 15 వ తేది నాడు హైదరాబాదులో నైజాం ఒక దర్బారు చేసెను. అప్పుడే కలకత్తానుండి తిరిగివచ్చిన రెసిడెంటు గవర్నర్ జనరల్ ముఖ్యసందేశమును నైజాంకు అందజేసెను. తరువాత రెసిడెంటు ప్రధానమంత్రి చేతిలో చేయి వేసుకొని ఈవలకు వచ్చుచుండగా జహంగీర్‌ఖాన్ అనువాడు రెసిడెంటును హత్యచేయుటకు ప్రయత్నించెను. ఆ ప్రయత్నము విఫలమయినది. ఈ విధముగా ఆరోజులలో వివిధ ప్రాంతాలయందు స్థానిక నాయకులు బయలుదేరి యీ

ఉద్యమాలకు నాయకత్వము వహించిరి. ఈ రెండవదశలో అనగా 1857 నుండి 83 వరకు సాలార్జంగే హైదరాబాదు ప్రధానమంత్రిగా నుండెను. ఆ కాలమున ఆయన అడుగడుగున రాజకీయఆందోళనములను ఎదుర్కొని అణచివేయవలసి వచ్చెను. 1867 వ సంవత్సరమున సాలార్జంగ్ కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టెను. కాని ఆ సంస్కరణలు ప్రజలను సంతృప్తిపరచలేదని వేరుగా చెప్పవలసిన పనిలేదు.

వాసుదేవబలవంత్ ఉదంతం

1879 వ సంవత్సరమున బ్రిటిష్‌వారికి ఎదురు తిరిగిన పూనాలోని మహారాష్ట్రనాయకుడగు వాసుదేవ బలవంత ఫడ్కే, గుల్బర్గా జిల్లాలోని సరిహద్దు గ్రామాలలో కొంతకాలము రక్షణ పొందియుండెను. గంగాపూర్‌లోని దత్తాత్రేయ దేవాలయములోకూడ ఈయన కొంతకాలము నివసించియుండెను. ఇందుకొరకై అక్కడి బ్రాహ్మణ పూజారులు అరెస్టు చేయబడిరి. కాని వాసుదేవ బలవంత్ అక్కడ దొరకలేదు. తరువాత ఆయన బీజాపూర్ జిల్లాలోని దేవన్‌గిరిలో పట్టుబడినాడు. ఆయన విచారణ వలన హైదరాబాదులోని ఇస్మాయిల్‌ఖాన్‌తో పాటు ఇతర రోహిలాలు ఆయనకు సహాయము చేయుటకు వాగ్దానము చేసిరనియు, ఇంగ్లీషువారికి వ్యతిరేకముగా పెద్ద సైన్యమును సమీకరించుటకు నిశ్చయించిరనియు తెలియుచున్నది. ఇంచుమించుగా ఇదే కాలమున హైదరాబాదు రాష్ట్రపు తూర్పు సరిహద్దులో గోదావరిజిల్లా యందలి చోడవరము ప్రాంతమందలి రంప గ్రామములో ఒక పెద్ద తిరుగుబాటు జరిగెను. ఇదే సమయమున భద్రాచలము తాలూకాలోని రేకపల్లెలో మరొక తిరుగుబాటు జరిగెను. ఈ రెండు తిరుగుబాట్లు 1880 సెప్టెంబరులో అణచివేయబడెను. రంప, రేకపల్లె గ్రామాలు హైదరాబాదు సరిహద్దున నుండుటవలన ఖమ్మం జిల్లాలోని కొన్ని తాలూకాలపై వీని ప్రభావము బాగుగా పడినది. మధిర

తాలూకాలోని కాకపల్లె ప్రాంతమున పాల్వంచదగ్గరి ఒడ్డిగూడెము ప్రాంతమున, ఇతర ప్రాంతాలయందును సంఘర్షణలు జరిగినవి. ఇటువంటి సంఘర్షణలు 1883 వరకు రాష్ట్రమందలి వివిధ ప్రాంతాలలో ఎన్నియో జరిగినవి. 1883 లో సాలార్‌జంగ్ చనిపోయినాడు. ఆయన మరణానంతరము రాజా నరేంద్రబహద్దూర్, లాయఖలీఖాన్ అను వారికి రాష్ట్ర పరిపాలన బాధ్యత అప్పగించబడినది. ఆ కాలమున హైదరాబాదు నుండి వాడీ వరకు ఒక రైల్వే లైను ఉండెను. ఈ రైల్వే లైనును ఒక ఇంగ్లీషు కంపెనీకి అప్పగించి, యీ లైనును వరంగల్లు వరకు అక్కడి నుండి ఒకవైపున భద్రాచలము, బెజవాడవరకు ఇంకొకవైపున చాందా వరకు పొడిగించుటకు ఒక ప్రణాళిక సిద్ధము చేయబడినది.

ఛటోపాధ్యాయ బహిష్కరణము

ఈ ప్రణాళిక సాలార్జంగ్ కాలముననే ఆమోదించబడెను. ఈ ప్రణాళికవల్ల రాష్ట్రమునకు ఆర్థిక నష్టము కలుగునని భావించి విద్యావంతులు కొందరు ఇందుకు వ్యతిరేకముగా పోరాడుటకు ఒక కమెటీని ఏర్పరచిరి. ఈ కార్యక్రమానికి డాక్టర్ అఘోరనాథ ఛటోపాధ్యాయ, ముల్లా అబ్దుల్ ఖయ్యూమ్‌లు నాయకత్వము వహించిరి. తత్ఫలితముగా అఘోరనాథ ఛటోపాధ్యాయ ఉద్యోగమునుండి తొలగింపబడి హైదరాబాదు నుండి పంపివేయబడెను.

విద్యావ్యాప్తి - వైజ్ఞానిక చైతన్యము

1885 వ సంవత్సరము వరకు హైదరాబాదులో విద్యావ్యాప్తికి కొన్ని సదుపాయాలు ఏర్పడి, ప్రజలలో చైతన్యము కలుగజేయగలిగిన ఒక ఉన్నత విద్యావంతుల శ్రేణి అవతరించినది. దారుల్ ఉలూమ్, సిటీ

హైస్కూల్, చాదర్ఘాట్ హైస్కూల్, మదర్సే అలియా, మదర్సే ఐజా మొదలయిన ప్రభుత్వ పాఠశాలలతోపాటు క్రిష్టియన్ మిషనరీలు స్థాపించిన గ్రామర్ స్కూల్, ఆల్ సెంట్స్ స్కూల్, వెస్లి స్కూల్, సెంట్ ఆన్స్ కాన్వెంటు మొదలయినవి పని చేయసాగినవి. వీటితో పాటు కొన్ని ప్రయివేటు సంస్థలు కూడ స్థాపితమైనవి. వీనిలో ముఫీదుల్ నామ్ హైస్కూల్, కీస్ హైస్కూల్, ధర్మవంత్ హైస్కూల్, మహబూబు కాలేజీ పేర్కొ-నతగినవి. హైదరాబాదులో 1887 వరకు మెడికల్ ఇంజ నీరింగ్ కాలేజీలు ఏర్పడినవి. కొందరు విద్యావంతులు ఉన్నత విద్య కొరకు ఇంగ్లాండుకు వెళ్ళివచ్చుట కూడ జరుగుచుండెను. న్యాయవాదుల వర్గము ఒకటి ఆవతరించినది. పత్రికలు స్థాపితమై ప్రజాభిప్రాయమును దిద్దసాగినవి. 1864 సంవత్సరమున మొట్టమొదటి ఇంగ్లీషు పత్రిక దక్కన్ టైమ్స్ స్థాపించబడినది. 1885 వరకు సుమారు ఇరువది అయిదు ఇంగ్లీషు, ఉర్దూ పత్రికలు వెలువడినవి. షౌకతుల్ ఇస్లాం వంటి ఉర్దూ పత్రిక పత్రికా స్వాతంత్ర్యమునకై జరిపిన పోరాటము చరిత్రాత్మక మైనది; మహోజ్వలమైనది. అప్పటివరకు ఫార్సీ భాష రాజభాషగా నుండెను. ప్రథమముగా 1884 వ సంవత్సరము ఫిబ్రవరి 21 తేదీనాడు ఉర్దూను రాజభాషగా ప్రభుత్వము ప్రకటించినది. క్రమక్రమముగా ఫార్సీ స్థానమును ఉర్దూ ఆక్రమించి రాజభాషగను, విద్యాబోధనా భాషగను రూపొందినది.

హైదరాబాదులోని పరిస్థితులు ఇట్లుండగా 1882 వ సంవత్సరము డిసెంబరు నెల 28 వ తేదీనాడు బొంబాయిలోని గోకుల్ దాసు తేజ్ పాల్ సంస్కృత కళాశాల భవనమున అఖిల భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన జరిగినది. ఈ సంఘటనను హైదరాబాదులోని విద్యావంతులు స్వాతం త్ర్యోద్యమ నాయకులు హర్షించిన సత్యమును ఇదివరకే ప్రస్తావించినాను.

ఈ విధముగా 1885 వ సంవత్సరమున స్వాతంత్ర్య ఉద్యమముయొక్క రెండవ దశ ముగిసి మూడవ దశ ప్రారంభమగుచున్నది.

స్వాతంత్ర్య సమరయోధులు

1895 వ సంవత్సరమున జవ్వాద్ హుసేన్ అను వ్యక్తి అప్పటి రెసిడెంటును హత్య చేయుటకు ప్రయత్నించిన నేరముపై హైదరాబాదు నుండి వెలుపలకు పంపివేయబడినాడు. 1897 లో పూనాలో కర్నల్ రేగాండ్‌ను హత్యచేయ ప్రయత్నించెనను నేరారోపణలో చిక్కుకొన్న ఛాపేకర్ కొంత కాలము హైదరాబాదుకు వచ్చి దాగుకొని, రాయచూరు జిల్లా గంగావతీ తాలూకాలో అరెస్టు చేయబడుట జరిగినది. 1879 లో వాసుదేవ్ బల్వంత్ ఫడ్‌కే అను మహారాష్ట్ర విప్లవ వీరుడు గుల్బర్గా జిల్లాలోని గాన్గాపూర్‌లో అరెస్టు చేయబడెను. 1899 లో బాబాసాహెబు అను విప్లవవీరుడు బీడ్ జిల్లాలో గొప్ప తిరుగుబాటు లేవదీసెను. అప్పటి ఇంగ్లీషు సైన్యమునకు యీయన సైన్యమునకు మధ్య సంకుల సమరము జరిగెను. 1899 ఏప్రిల్ నెల 14 వ తేదీ నాడు బాబా సైనికులు చాలా మంది చంపబడి, బాబా పారిపోవుట జరిగినది. తరువాత అతనిని గూర్చిన వివరాలు తెలియవు.

విప్లవవీరులకు నిలువ నీడయిచ్చిన నేల

1900 సంవత్సరము తరువాత స్వదేశీ ఉద్యమము ప్రారంభమయినది. బెంగాలు, మహారాష్ట్ర ప్రాంతాల ఉద్యమాల ప్రభావము హైదరాబాదులో కూడ కనపడుచున్నది. హైదరాబాదులో విచారణ చేయబడినవారు, వెలుపలకు పంపబడినవారు, వెలుపలికి వెళ్ళిపోయినవారు చాలమంది కలరు. స్వదేశీ ఉద్యమముతోబాటు విప్లవోద్యమముకూడ నడిచినది. ఉస్మానాబాదు జిల్లాలోని ఔసాగ్రామములో విష్ణు పింగ్లే అను మహారాష్ట్రవీరుడు కొన్ని సంవత్సరాలు నివసించెను. ఇండియా వైస్రాయి

హర్డింజ్ పైన బాంబు వేసిన నేరములో చిక్కుకొన్న సేనాపతి బాపట్ కొన్ని సంవత్సరాలు ఔరంగాబాద్‌లో దాగుకొనెను. 1909 వ సంవత్సర ములో నాసిక్ జిల్లా కలెక్టరైన జాక్సన్‌ను హత్యచేసిన విద్యార్థిదళ నాయ కుడు అనంతకావేరే కొంతకాలము ఔరంగాబాదులో గడిపెను. 1933 లో కాకినాడ బాంబు కేసుతో సంబంధము కలిగిన భయంకరాచారి హైదరా బాదుకు వచ్చి ఆయుధ సామగ్రిని తీసికొని తిరిగివెళ్ళు సందర్భమున కాజీపేటలో పట్టుబడెను.

శాంతి ఉద్యమాలు-సరోజినీదేవి

ఈ విధమైన విప్లవ ఉద్యమాలతోపాటు మొదటి ప్రపంచయుద్ధము తరువాత ఆంధ్ర మహారాష్ట్ర కర్ణాటక జిల్లాలలో చట్టబద్ధమైన శాంతియుత ఉద్యమాలు బయలుదేరినవి. ఈ ఉద్యమాలను స్థాపించి పోషించినవారిలో కేశవరావు కోరట్‌కర్, వామన్ నాయక్, మాడపాటి హనుమంతరావు గార్లను పేర్కొనవలసియున్నది. ఈ విధమైన ఉద్యమాలలో ఆంధ్ర మహారాష్ట్ర కర్ణాటక మహాసభలతో పాటు హైదరాబాదు రాజకీయ మహా సభను కూడ పేర్కొనవలసి యున్నది. వీటిలో మార్గదర్శకమయినది ఆంధ్ర మహాసభయని మనము గమనింపవలసియున్నది. రాఘవేంద్ర రావు శర్మ, తారానాథ్ మొదలయినవారు యీ కాలమునందలి రాజకీయ బాధితులు. ఖిలాపత్ ఉద్యమంలో చాల మంది ముస్లింలు పాల్గొనిరి.

హైదరాబాదు కాంగ్రెసు వాదులలో మొట్టమొదటి వారిలో నొకడు ముల్లా అబ్దుల్ ఖయూం. ఈయన కుమారుడే ముల్లా అబ్దుల్ బాసిత్. మన జాతీయోద్యమములో అగ్ర శ్రేణి నలంకరించి సకల భారత, కాదు; సకల ప్రపంచ ప్రఖ్యాతి వహించిన విదుషీమణి, వీరనారీమణి, త్యాగ మూర్తియైన సరోజినీదేవి హైదరాబాదు వాస్తవ్యురాలు, ఆంధ్రుల ఇంటి కోడలు, అఘోరనాథ్ చటోపాధ్యాయ కూతురు.

కొన్ని ఉజ్జ్వల ఘట్టములు

ఆంగ్లేయుల అనుమానాలు

క్రీ॥ శ॥ 1800 సం॥న నైజాం బ్రిటిష్ ప్రభుత్వానికి సామంతుడై ఒడంబడికను కుదుర్చుకొన్నినందువలన ఆయన పరిపాలిత ప్రాంతము రక్షిత ప్రాంతమయ్యేను.. ఈ ఒడంబడిక ప్రకారము ఇంగ్లీషు వారికి యుద్ధకాలమునందు సహాయము చేయవలసిన బాధ్యత నైజాముకు కలిగెను. కాని కొంతకాలము వరకు నైజాము సహాయము బ్రిటిష్‌వారికి సంతృప్తి కరముగ నుండలేదు. మహారాష్ట్రులతో బ్రిటిషు వారికి కలిగిన యుద్ధములలో నైజాము సైనికులు సక్రమముగా సహకరించలేదని బ్రిటిష్‌వారికి ఆగ్రహము కలిగెను. ఇంతవరకుముందు నిజాము ఫ్రెంచివారి మిత్రుడుగా నుండినందున నైజాము సైన్యమునకు కొంత ఫ్రెంచి పక్షపాతము ఉండి నట్లు అనుమానించబడెను. ఫ్రెంచివారితో సైన్యసంబంధము వదలిపోయిన తర్వాతకూడ కొంతమంది ఫ్రెంచివారు నైజాము సైన్యములో పనిచేయు చుండిరి. ఈనాటికిని నల్లగొండకు వెళ్ళు త్రోవలో దిల్సుఖ్‌నగర్ వద్ద ఫ్రెంచివారి గోరీలు కనబడును. హైద్రాబాదులోని త్రూప్ బజారు ఫ్రెంచి సైన్యముల ఉనికివలన త్రూప్ బజారని పేరందెను. ఫ్రెంచివారి ప్రభావము ఇప్పటికిని హైదరాబాదులోని ఆనాటి భవనములమీద కనబడును. ఇప్పటి గోషామహల్ హైస్కూలులోనికి వెళ్ళి చూచినచో ఫ్రెంచి ప్రభావము గోచరించును బహుశ ఈ ఫ్రెంచివారితో కలిగిన గాఢ సంబంధము వలననే కాబోలు, చాలాకాలము వరకు నైజాము సైన్యమునకు బ్రిటిష్ వారితో ఆప్తత కుదరలేదు. నిజామ్ సైనికులు బ్రిటిషు వ్యతిరేకులను భావము బ్రిటిషు వారికి గలిగెను. డ్యూక్ అఫ్ వెల్లింగ్టన్ అను ప్రసిద్ధి

గాంచిన ఆర్థర్ వెల్లస్లీ అపుడు హైద్రాబాదు సైనికోద్యోగిగా యుండెను. ఆయన నిజాము సైనికుల యొక్క బ్రిటిషు వ్యతిరేకతను గూర్చి తీవ్రంగా ఆక్షేపించెను. దానిపైన అపుడు గవర్నర్ జనరల్‌గా నుండిన వెల్లస్లీ నిజాము ఔదాసీన్యమునకు, నిర్లక్ష్యతకు, మైత్రీ లోపమునకు గట్టిగా మందలించెను. అంతియేగాక నైజాము సైన్యమున్ను కట్టుదిట్టము చేయ వలెనని ఆయన సూచించెను. 1812 లో అప్పుడు హైద్రాబాదులో రెసిడెంటుగా నున్న ఆంగ్ల మహాశయుడు యూరోపియన్ సైనికులను కొందరిని నైజాము సైన్యములోనికి దిగుమతి గావించి, నైజాము సైన్యమును సంస్కరించు కార్యము నారంభించెను. ఈ విధముగా సంస్కరించబడిన సైన్యమే హైద్రాబాదు కంటింజెంట్. ఈ సైన్యమే హైద్రాబాదు రాష్ట్రములోని తిరుగుబాట్లను అణచివేయుటకు నలుబదివత్సరముల వరకు ఉపయోగ పడెను. ఈ సైన్యమునకు ముఖ్యకేంద్రము బొల్లారమైయుండెను. దీనికి శాఖలు ముఖ్తల్, లింగ్సగూర్, మోమినాబాద్, ఔరంగాబాద్, వరంగల్ నగరములలో ఉండెను.

దివాన్ చందూలాల్ హయాం

సుమారు నలుబది సంవత్సరాలుగా అనగా హైద్రాబాదు రాష్ట్రానికి సాలార్‌జంగ్ దివానగునంతవరకు, అప్పటి హైదరాబాదు ప్రభుత్వం సక్రమ పరిపాలన, సత్పరిపాలనలను గూర్చి తగిన శ్రద్ధ గైకొనినట్లు కానరాదు. అపుడు దివాన్‌గా నుండిన చందూలాల్‌కు ఇంగ్లీషువారి అనుగ్రహమును సంపాదించుటే ప్రధాన లక్ష్యముగా యుండెను. ప్రజలను గూర్చిగాని, పరిపాలనను గూర్చిగాని ఆయన తగిన శ్రద్ధ తీసికొనలేదు. 1800 నుండి 1850 వరకు హైదరాబాదు రాష్ట్ర పరిస్థితు లీవిధముగా నుండెను. నిజానికి ఆ కాలమున ఇంగ్లీషువారిచే శిక్షితమయిన సైన్యమే లేకపోయినచో హైదరాబాదులో చెలరేగిన తిరుగుబాటులను, స్వాతంత్ర్యో

దృమాలను అణచ వీలులేకపోయెడిది. ఈ విధముగా తిరుగుబాటుల నణచి నిజాము అస్తిత్వమును నిలబెట్టిన ఇంగ్లీషువారు ఇక్కడి పరిపాలనను సవరించుట తమ కర్తవ్యమని భావించి అందుకొరకై నిజాముకు సలహాల నియ్యవలసి యుండెను. కాని వారట్లు చేయలేదు. 1820 సంవత్సరములో ఒక్కసారి మాత్రము సర్ చార్లెస్ మెట్కాఫ్ సర్వే మరియు సెటిల్మెంట్ శాఖలలో (బందోబస్తు) ఇంగ్లీషువారిని నియమించవలసినదని చందూలాల్‌ను కోరెను. కాని యీ కోరిక అప్పుడు దివానుగా నుండిన చందూలాల్‌కు రుచింపలేదు. అప్పుడు గవర్నరు జనరల్‌గా లార్డ్ హేస్టింగ్స్ ఉండెను. మార్క్విస్ ఆఫ్ హేస్టింగ్స్‌కు, మెట్కాఫ్‌కు మధ్య మంచి సంబంధములు లేకపోయినందున చందూలాల్ కొక మంచి నెపము దొరికెను. అందుకొరకు చందూలాల్ ఇంగ్లీషువారు తమ ఆంతరంగిక వ్యవహారములలో జోక్యము కలుగచేసికొనవలదని గవర్నర్ జనరల్‌కు అసమ్మతి తెలిపెను. అందుచేత మెట్కాఫ్ ప్రారంభించిన యూరోపియన్ ఉద్యోగుల నియామకమను ఉద్యమము కొన్ని సంవత్సరాలలోనే అంతమొందెను. తర్వాత దినదినము పరిపాలనము చెడిపోజొచ్చెను. ఇట్టి పరిస్థితులలో ప్రజలకు తిరుగుబాటొక్కటే మార్గాంతరముగా నుండెను. అందుచేత యీ కాలమందు తిరుగుబాటులు అన్ని జిల్లాలలో వ్యాపించెను. యీ తిరుగుబాటులకు ముఖ్య కారణము దుష్పరిపాలనము. తిరుగుబాటుల నణచుటకు నిజామునకు సహాయము చేసిన ఇంగ్లీషువారు రాష్ట్రములో సత్పరిపాలనను ప్రవేశపెట్టుటకు శ్రద్ధవహించకపోయిరి. బహుశః పరిపాలన దినదినము చెడిపోయి పరిస్థితి అధ్వాన్నమయినచో రాష్ట్ర పరిపాలనను పూర్తిగా తమ చేతిలోనికి తీసుకొనుటకు తగిన అవకాశము లభించునని ఇంగ్లీషువారు భావించియుండిరేమో! ఎందుకనగా, తర్వాత పరిపాలనా లోపమును కారణముగా పురస్కరించుకొని, రాష్ట్రములోని సారవంత ప్రాంతములయిన బీదరు మొదలయిన వానిని నిజాము నుండి

ఇంగ్లీషువారు తమ స్వాధీనములోనికి తీసికొనిరి. అందుచేతనే హైద్రాబాదు పరిపాలనము యొక్క సంస్కరణను గూర్చి శ్రద్ధవహించకపోవుట వలన ఇంగ్లీషువారి ఉద్దేశాలను అనుమానింపవలసివచ్చుచున్నది.

1817-1857 వరకు హైద్రాబాదు చరిత్ర ప్రజల తిరుగుబాటుల చరిత్ర యని చెప్పవచ్చును. ఈ తిరుగుబాటులకు కారణము దుష్పరిపాలన యనియే చాలమంది గ్రంథకర్తలు అభిప్రాయపడినారు.

ప్రభుత్వముపై ప్రజల తిరుగుబాటు

ప్రభుత్వముపై ప్రజలు చేసిన యీ తిరుగుబాటులో కొన్ని ముఖ్యమైన వాని వివరాలు యీ క్రింది విధముగా నున్నవి.

నాందేడ్ జిల్లాలోని నాయక్ తిరుగుబాటు

(1) నాందేడ్, పర్భనీ, బీదర్ జిల్లాలలో గంగానదీ తీరమున హట్కర్లను ఒక తెగవారు నివసించుచుండిరి. ఈ తెగవారి నాయకులు సుమారు 20 సంవత్సరాల కాలము క్రీ. శ. 1819 వ సంవత్సరము వరకు నిరంతరము వరుసగా తిరుగుబాటులు చేయుచునే యుండిరి. వీరి నాయకుడు నౌసాది, నాందేడ్‌కు 20 మైళ్ళ దూరమున నున్న నావా దుర్గమున కధిపతిగా నుండెను. 1819 వ సంవత్సరమున బ్రిటిష్‌వారి నాయకత్వమున హైదరాబాదు సైన్యాలు ఈ దుర్గమును ముట్టడించి, 24 రోజులు యుద్ధము గావించి, తుట్టతుదకు బహుకష్టముమీద అతి ప్రయాసతో ఈ కోటను స్వాధీనము చేసుకొనిరి. ఈ కోటలో 538 మంది యుండిరి. అందులో 438 మంధి యుద్ధములో చంపబడిరి. 80 మంది తీవముగా గాయపడిరి. 20 మంది మాత్రమే సజీవులుగా నుండిరి. బ్రిటిష్‌వారి సైన్యమునకుకూడ చాల నష్టములు కలిగెను. తరువాత హట్కర్ల స్వాధీ

మునను్న మరికొన్ని కోటలుకూడ పట్టుకొనబడి, వారి తిరుగుబాట్లు అణచివేయబడెను. (2) 1818 వ సంవత్సరమున జూలై నెలలో బీడ్ జిల్లాలో ధర్మాజ్ ప్రతాపరావు అను వీరుడు బ్రిటిష్‌వారికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేసెను. ఆయన కోట 'దివి'. బ్రిటిష్‌వారి సైన్యాలు దివిమీద దాడిచేసి, తీవ్ర ప్రతిఘటన తరువాత దానిని పట్టుకొనెను. (3) 1818 వ సంవత్సరము మే నెలలో రాయచూర్ జిల్లాలో వీరప్ప యను యోధుడు తిరుగుబాటు గావించి "కొప్పల్" మరియు "బహద్దుర్ బండ" అను కోటలను స్వాధీనము చేసుకొనెను. తరువాత అప్పుడు లెఫ్టినెంట్ కర్నల్ ప్రేజర్ నాయకత్వమున హైద్రాబాద్ సైన్యము ఈ కోటలను స్వాధీనము గావించుకొనెను. (4) 1822 వ సంవత్సరములో ఆదిలాబాదు జిల్లాలోని మాహూర్‌లో మరొక తిరుగుబాటు చెలరేగగా, కమాండర్ గొర్డన్ నాయకత్వమున కొంత సైన్యము వెళ్ళి దానిని అణచివేసెను. (5) 1820 వ సంవత్సరమున బీదర్ జిల్లాలోని ఉద్గీర్‌లో దేశ్‌ముఖ్ శివలింగయ్య తిరుగుబాటు గావించి, కొన్ని కోటలను ఆక్రమించుకొనెను. అప్పుడు హైద్రాబాదు సైన్యము దాడిచేయగా శివలింగయ్య తప్పించుకొనిపోయెను. కాని ఉద్గీర్, జల్కోడ్, బత్తిదామ్, సూలాలికోటలు బ్రిటిష్ వారి స్వాధీనమయ్యెను. తిరుగుబాటు అణచివేయబడెను. 1821 వ సంవత్సరమున బీదర్‌జిల్లాలోని క్రిష్ణాపూర్ ప్రాంతమున తిర్మల్‌రావు తిరుగుబాటు గావించెను. (6) 1821 లో నిజామాబాదులోని సిర్ణపల్లిలో, భవానీపేటలో, కామారెడ్డి వద్ద బీబీపేటలో తిరుగుబాటుకు లక్ష్మణరెడ్డి నాయకత్వము వహించెను. ఈ తిరుగుబాటులన్ని తరువాత అణచివేయబడినవి. ఇంచుమించుగ ఈ కాలముననే మంతెన తాలూకాలోని "మహదేవ్‌పూర్"లో ఒక తిరుగుబాటు చెలరేగెను. (7) భిల్లుల తిరుగుబాటులు ఈ కాలమున చాల జరిగినవి. 1818 మరియు 1822 సంవత్సరములందు రెండు సారులు భిల్లులు ఔరంగాబాదులో తిరుగుబాటు గావించిరి. ఈ తిరుగుబాటులు 1860 వ సంవత్సరమువరకు సాగుచునే యుండెను. 1859 వ సంవత్సరము అహమ్మద్‌నగరములో భాగోజీనాయక్, ఔరంగాబాదులో

గోవిందరావు కాశీరాజ్, షాభాజీనాయిక్ అనువారలు భిల్లుల తిరుగుబాటు లకు నాయకత్వము వహించిరి.

చెలరేగిన స్థానిక నాయకులు

1841 వ సంవత్సరమున రాయచూర్ జిల్లాలో తిరుగుబాటు చెల రేగెను. ఈ తిరుగుబాట్లకు కోౖహా అను అరబ్బుతోపాటు నరసింగరావను యోధుడు నాయకత్వము వహించి, దేవ్‌దుర్గ్‌వద్ద సైన్యమును సమీక రించుకొనిరి. వీరు అనర్థాందివద్ద గొప్ప యుద్ధముచేసి బీజపూర్ జిల్లాలో ప్రవేశించి 'బాదామి' అను దుర్గమును పట్టుకొనిరి. తరువాత ఈ కోటలను హైద్రాబాదు సైన్యము తమ స్వాధీనము గావించుకొని కోౖహా, నర్సింగ రావులను బంధితులను గావించెను. 1831 లో మహబూబ్‌నగర్ జిల్లాలోని వనపర్తియందు లక్ష్మయ్య అను యోధుడు తిరుగుబాటు గావించెను. 1860 లో అదిలాబాదు జిల్లాలోని నిర్మల్‌లో రామాగౌడ్ అను వీరుడు తిరుగుబాటు చేసెను. భద్రాచలము జమీందారుకూడ యీ కాలముననే ఒక తిరుగుబాటుకు నాయకత్వము వహించెను. ఇది క్లుప్తముగా కొన్ని ముఖ్యమైన తిరుగుబాట్లచరిత్ర. గమనించదగిన విశేష మేమనగా, యీ తిరుగుబాట్లకు రోహిలాలుగాని, అరబ్బులుగాని నాయకత్వము వహించ లేదు. వీనికి జిల్లాలలో స్థానికులైన వీరులే నాయకత్వము వహించిరి. నలుబది సంవత్సరాలవరకు నిరంతరము కొనసాగిన యీ తిరుగుబాట్లను అణచివేయుట ఇంగ్లీషువారిచే శిక్షితమైన నైజాం సైన్యమునకు ఒక పెద్ద సమస్యగా నుండెను. బహుకష్టముతో యీ తిరుగుబాట్లు అణచివేయబడెను. 1857 వ సంవత్సరము తరువాత ప్రభుత్వ విధానమున కొంత మార్పు వచ్చెను. పరిపాలనా విధానమును బాగుచేసి ప్రభుత్వమును సమర్థవంత ముగా నిర్వహించనిచో రాష్ట్రమునకు భద్రత లేదను సత్యము తుట్టతుదకు హైద్రాబాదు ప్రభుత్వము గ్రహించక తప్పలేదు. విదేశ పరిపాలనమును, ప్రజల శ్రేయస్సును అభిలషించని ప్రభుత్వమును ప్రజలు ఎన్నడూ సహించలేరని యీ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర నిరూపించుచున్నది.

19 వ శతాబ్దమున హైదరాబాదులో పత్రికా స్వాతంత్ర్యము

ప్రాథమికస్వత్వాలు - పత్రికలు

పోలీసు చర్యకు పూర్వము హైద్రాబాదు రాష్ట్రమున పత్రికలు కఠిన నిర్బంధములకు గురియైన సత్యము సుప్రసిద్ధము. నిజానికి హైదరాబాదు ప్రజల పోరాటము ప్రాథమిక స్వత్వముల సాధనకొరకు జరిగిన పోరాటమే. గడచిన శతాబ్దమున హైదరాబాదు ప్రజల స్వాతంత్ర సమర వృత్తాంతమును పరిశీలించినపుడు నిర్భయముగా ప్రజల పక్షము వహించిన పత్రికల బాధలు మనకు ప్రస్ఫుటముగా కనబడుచున్నవి. 19వ శతాబ్దమున హైద్రాబాదు రాష్ట్రమున ప్రజల భాషలలో నడిపిన పత్రికలు లేకుండెను. ఒకటి రెండు ఇంగ్లీషు పత్రికలు, కొన్ని ఉర్దూ పత్రికలు మాత్రము ఉండెను. ఆ పత్రికలకు గూడ ప్రజలపక్షము వహించి ప్రభుత్వమును విమర్శించు అవకాశము నిరాకరింపబడెను. ఈ సందర్భమున దొరికిన కొన్ని వివరాలు గమనించదగి యున్నవి.

పత్రికలపై ప్రభుత్వం దాడి

హైద్రాబాదు రాష్ట్రమున 1891 వ సంవత్సరమున అస్మాన్‌జా ముఖ్యమంత్రిగా నుండెను. ఆయన పరిపాలనలో పత్రికాస్వాతంత్ర్యము మీద మొదటిసారి తీవ్రమైన దాడి జరిగినది, ఈ సంవత్సరమున అప్పుడు హోమ్ సెక్రటరీగా నుండిన ఫతేనవాజ్ జంగ్ బహద్దూర్ సంతకముతో పోలీస్‌కమీషనర్‌కు ఒక నోటీసు జారీ చేయబడినది. ఆ నోటీసు ప్రకారం (1) "అఫ్సరుల్ అఖ్బార్" అను ఒక పత్రికనుండి ప్రభుత్వ అనుమతి

కొరకై విజ్ఞప్తి చేయవలసినదని కోరబడినది. అప్పటివరకు పత్రికలు నడుపుటకు ప్రభుత్వము అనుమతి అవసరము లేకుండెను. అంతేగాక అప్పటికి 18 నెలలముందే ఆ పత్రికయొక్క ప్రకటన ఆగియుండెను. అయినను పునః ప్రకటనకొరకు ప్రభుత్వముయొక్క ఆజ్ఞ తీసుకొనవలసినదని యీ పత్రిక ఆదేశింపబడినది. (2) పత్రికలు ప్రభుత్వమునకు ఒక "ఎకరార్‌నామా" కూడా వ్రాసి యీయవలసినదని ప్రభుత్వము ఆజ్ఞాపించినది. "దక్కన్‌పంచ్", "హైద్రాబాద్ గెజెట్"లు ఈవిధమైన "ఎకరార్ నామా"లు దాఖలు చేసియుండెను. ఇతర పత్రికలుకూడా ఆ విధముగనే దాఖలు చేయవలెనని కోరబడినవి. (3) "ఎకరార్ నామా"లో ఉల్లేఖించబడిన షరతుల నుల్లంఘించుటకు వీలులేదు. ఇట్లు ఉల్లంఘించిన పత్రికలను గూర్చి పోలీసు కమీషనర్ వెంటనే ప్రభుత్వమునకు రిపోర్టు చేయవలెను. అత్యవసరమని తోచినప్పుడు ఏ పత్రికనైనను ఆపివేయుటకు పోలీస్ కమీషనర్‌కు ఆజ్ఞ యీయబడెను. ఈవిధముగ పత్రికా స్వాతంత్ర్యము పోలీసువారి అదుపు ఆజ్ఞలకు పరిమితము చేయబడినది.

పత్రికల నేడిపించిన ఏడు షరతులు

ఈ ఎకరార్‌నామాలోని ఏడు షరతులను పరిశీలించినప్పుడు పోలీసుల చేతులలో పత్రికలు ఉండవలెనను ఉద్దేశము. వాని వెనుకనుండి తొంగిచూచుచున్నది. ఈ షరతుల ప్రకారము (1) బ్రిటిష్ ప్రభుత్వమునకు వ్యతిరేకముగా ఏమియు వ్రాయరాదు. (2) నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకముగా అసలే వ్రాయగూడదు. (3) బ్రిటిష్ ఇండియాలో కాని, హైద్రాబాదు నందుకాని ప్రజలలో అభిప్రాయ భేదాలు, మత సంఘర్షణలకు దారితీయు వ్రాతలు వ్రాయరాదు. యీ వ్రాతల ధోరణిని నిర్ణయించువారు పోలీసు అధికారులే. (4) ఎవరికిని భయము, బెదిరింపు, విచారము

కలిగించు వ్రాతలు వ్రాయకూడదు. (5) ప్రభుత్వోద్యోగులను బెదిరించు వ్రాతలు వ్రాయరాదు. (6) ఆకాశరామన్న ఉత్తరాలు ప్రకటించగూడదు. విలేఖరి పేరులేని వ్రాతలు ప్రకటించకూడదు (7) ప్రజలకు ప్రభుత్వము మీదగాని, ప్రభుత్వ ఉద్యోగుల మీదగాని చెడ్డ అభిప్రాయము కలిగించు వ్రాతలు వ్రాయగూడదు. ఇటువంటి హిరణ్యాక్ష వరములు ఇంకెన్నియో పత్రికల నుండి కోరబడెను. ఈ షరతుల నుల్లంఘించినచో పత్రికల నాపుటకు ప్రభుత్వమునకు అధికారము కలదు. పత్రికలను ఆపుటవలన కలుగు నష్టమునకు ప్రభుత్వమే బాధ్యత వహించదు. ఇన్ని షరాలను అంగీకరించి నడిపిన పత్రికలు ప్రజలకు ప్రాతినిధ్యము వహించుట కెట్టి అవకాశములేదు. ఈ షరతుల ప్రకారము నడిపిన పత్రికలు ప్రభుత్వము గెజెట్లుగనో లేక సమాచార శాఖవారు ప్రకటించు సమాచార వాఙ్మయము గనో తయారగుట స్పష్టము.

1891 కి ముందు పత్రికలను నడుపుటకు ప్రభుత్వము నుండి అనుమతి తీసుకొనవలెనను నిర్బంధము లేకుండెను. ఈ సమయముననే బ్రిటిషు ఇండియాలో గవర్నరు జనరల్ యీ విధమైన ఒక ఉత్తరువును జారీ చేసినట్లు తెలుస్తుంది. ఆ ఉత్తర్వు యొక్క పుత్రికయే హైద్రాబాదు హోమ్ సెక్రటరీగారి ఆజ్ఞయని చెప్పబడుచున్నది. పోలీసు చర్యకు పూర్వము ప్రజల మీద విశృంఖలముగా పుంఖానుపుంఖముగా ప్రయోగింపబడిన, గస్తీనిషాన్ 53 అను వాగ్బంధన శాసనము పైన పేర్కొనిన ఉత్తర్వు యొక్క సంతానమే.

సాహసోపేత ధిక్కారము

ఆ రోజులలో కొన్ని పత్రికలు ధైర్యముగా యీ షరతుల అమలును వ్యతిరేకించినవి. 1891 వ సంవత్సరం జూన్ 11 వ తేదీనాడు

"దక్కన్ టైమ్స్"అను పత్రికలలో ప్రభుత్వం కోరిన "ఎకరార్‌నామా" యొక్క అనువాదము ప్రకటింపబడినది. ప్రభుత్వము ఇటువంటి షరతుల విధించుట చాలా అన్యాయమని, ఇది దురాక్రమణ అనియు, ప్రజాస్వామిక వ్యతిరేక చర్య యనియు ఈ ప్రకటనలో తీవ్రముగా నిరసించబడినది. ఆ కాలమున హైదరాబాదులో "షౌకతుల్ ఇస్లాం" అను ఒక పత్రిక యుండెను. ఈ పత్రికా సంపాదకుడు 'హజీకర్ఖాన్' నిర్భయ స్వభావుడు, ప్రజాస్వామికవాది. అందుచేత యీ ఎకరార్ నామాకు వ్యతిరేకముగా ప్రభుత్వముతో పోరాడెను. ఆ పోరాటము చరిత్రాత్మకమైనది; ఉజ్వల మైనది. ఈ సందర్భమున ఆయన వ్రాసిన వ్రాతలు ఆంధ్రీకరించి ప్రకటించినచో ఆనాడు ప్రజల హృదయాలలో యెటువంటి అగ్ని రగులు కొని యుండెడిదో స్పష్టము కాగలదు. 1891 జూన్ 14 వ తేదీనాటి "షౌకతుల్ ఇస్లాం" అనుబంధములో ప్రజలనుద్దేశించి ఒక బహిరంగ లేఖ ప్రకటించబడెను. ఈ లేఖలో మొత్తము భారతదేశమునందు ఒక్క హైద్రాబాదు రాష్ట్రములోనే మధ్యకాలపు రాజరికము చెలాయించబడు చుండెననియు, ప్రభుత్వోద్యోగులు, స్వార్థపరులు. లంచగొండులు, అధి కార దుర్వినియోగము చేయువారై యున్నారనియు, వారి మనస్తత్వమే ఈ ఎకరార్‌నామాలో ప్రతిబింబించుచున్నదనియు ప్రజలు తమ అభి ప్రాయాలను ఈ విషయమయి స్వేచ్ఛగా ప్రకటించవలెననియు, వానిని పత్రికకు పంపించవలెననియు ఉద్ఘాటించబడినది. ఈ సందర్భములో పోలీసు కమీషనరుకు సంపాదకుడు వ్రాసిన ఉత్తరముగూడ చాల గొప్పది. ఈ ఉత్తరములో ఎకరార్‌నామాయొక్క నియమము తీవ్రముగా నిరసించ బడినది. ప్రభుత్వము ఉద్దేశము గట్టిగా ప్రశ్నించబడినది. ఈ సంద ర్భమున ప్రభుత్వము అనుసరించదలచిన విధానమేమిటో తెలుపవలసిన దని కూడ యిందులో ప్రశ్నింపబడినది. "షౌకతుల్ ఇస్లాం" 14 వ జూన్ 1891 నాటి 35 వ సంచికలో హోం సెక్రటరీగారి యీ ఉత్తరవు

"దక్కన్ టైమ్స్" అను పత్రికలలో ప్రభుత్వం కోరిన "ఎకరార్ నామా" యొక్క అనువాదము ప్రకటింపబడినది. ప్రభుత్వము ఇటువంటి షరతుల విధించుట చాలా అన్యాయమని, ఇది దురాక్రమణ అనియు, ప్రజాస్వామిక వ్యతిరేక చర్య యనియు ఈ ప్రకటనలో తీవ్రముగా నిరసించబడినది. ఆ కాలమున హైదరాబాదులో "షౌకతుల్ ఇస్లాం" అను ఒక పత్రిక యుండెను. ఈ పత్రికా సంపాదకుడు 'హజీకర్తాన్' నిర్భయ స్వభావుడు, ప్రజాస్వామికవాది. అందుచేత యీ ఎకరార్ నామాకు వ్యతిరేకముగా ప్రభుత్వముతో పోరాడెను. ఆ పోరాటము చరిత్రాత్మకమైనది; ఉజ్వల మైనది. ఈ సందర్భమున అయన వ్రాసిన వ్రాతలు ఆంధ్రీకరించి ప్రకటించినచో ఆనాడు ప్రజల హృదయాలలో యెటువంటి అగ్ని రగులు కొని యుండెడిదో స్పష్టము కాగలదు. 1891 జూన్ 14 వ తేదీనాటి "షౌకతుల్ ఇస్లాం" అనుబంధములో ప్రజలనుద్దేశించి ఒక బహిరంగ లేఖ ప్రకటించబడెను. ఈ లేఖలో మొత్తము భారతదేశమునందు ఒక్క హైద్రాబాదు రాష్ట్రములోనే మధ్యకాలపు రాజరికము చెలాయించబడు చుండెననియు, ప్రభుత్వోద్యోగులు, స్వార్థపరులు. లంచగొండులు, అధి కార దుర్వినియోగము చేయువారై యున్నారనియు, వారి మనస్తత్వమే ఈ ఎకరార్‌నామాలో ప్రతిబింబించుచున్నదనియు ప్రజలు తమ అభి ప్రాయాలను ఈ విషయమయి స్వేచ్ఛగా ప్రకటించవలెననియు, వానిని పత్రికకు పంపించవలెననియు ఉద్ఘాటించబడినది. ఈ సందర్భములో పోలీసు కమీషనరుకు సంపాదకుడు వ్రాసిన ఉత్తరముగూడ చాల గొప్పది. ఈ ఉత్తరములో ఎకరార్‌నామాయొక్క నియమము తీవ్రముగా నిరసించ బడినది. ప్రభుత్వము ఉద్దేశము గట్టిగా ప్రశ్నించబడినది. ఈ సంద ర్భమున ప్రభుత్వము అనుసరించదలచిన విధానమేమిటో తెలుపవలసిన దని కూడ యిందులో ప్రశ్నింపబడినది. "షౌకతుల్ ఇస్లాం" 14 వ జూన్ 1891 నాటి 35 వ సంచికలో హోం సెక్రటరీగారి యీ ఉత్తరువు

లను గూర్చి సంపాదకీయముగా తీవ్ర విమర్శ చేయుట జరిగినది. ఈ సంపాదకీయములో మిక్కిలి కఠినమైన పదజాలము ఉపయోగించబడినది. లంచగొండితనము, అధికార దుర్వినియోగము, నిరంకుశత్వము, స్వార్థపరత్వము మొదలయిన వానికి అలవాటుపడిన ప్రభుత్వోద్యోగుల దుశ్చర్యలే ఈ ఉత్తర్వు రూపము పొందినవని యిందులో ఉద్ఘాటించబడినది. ఇది అనాగరిక చర్యయని తెలుపబడినది. ఈ ఉత్తర్వులకు హంతక కాండయని ఈ సంపాదకీయములో నామకరణము చేయబడినది. సకలభారతమందలి పత్రికాచరిత్రలో యింత నిర్భయముగా వ్రాసిన సంపాదకీయాలు మిక్కిలి తక్కువ. పత్రికాసంపాదకులు, స్వాతంత్ర్య ప్రియులందరు ఈ సంపాదకీయమును పఠించవలసియున్నది. తరువాత కొన్ని రోజులకు "జైనొద్దీన్" అను పోలీసు "మొహత్మీమ్" సంతకముతో వెంటనే ఎకరార్‌నామా ఈయవలసినదని సంపాదకునికి నోటీసు అందజేయబడినది. సంపాదకుడు యీ "ఎకరార్‌నామా" షరతుల గురించి వ్యాఖ్యానించుచు వాడిన పదాలు గమనించదగినవి. 'నాజాయజ్' 'నాలాయఖ్' 'ఋష్వత్‌ఖోర్' 'బద్మాష్' మొదలైన పదాలు ఇందులో ఉపయోగించబడినవి. తరువాత రెండు వారాలకు అప్పుడు హోమ్ సెక్రటరీగా నున్న ఫతేనవాజ్ జంగ్ సంతకముతో జారీ చేయబడిన ఉత్తర్వు ననుసరించి ఈ పత్రిక అపుచేయబడెను. ఈ ఉత్తరువులో అప్పటి ముఖ్యమంత్రియైన నవాబ్ ఆస్మాన్‌జా బహద్దుర్‌గారి దృష్టికి 'షౌకతుల్ ఇస్లాం' ౪౬ వ సంచికలోని సంపాదకీయము తీసుకొని రాబడినదని, అందులో ఉపయోగింపబడిన పదజాలము కఠినముగాను, అసభ్యముగా ఉన్నదనియు, చేయబడిన ఆరోపణలు నిరాధారమైనవనియు తెలు

షుచు పత్రికను వెంటనే ఆపివేయవలసినదని ఉత్తరువు పంపబడినది. ముద్రణాలయము మాత్రం యజమాని కీయవలసినదని ఆజ్ఞాపింపబడెను. అయితే ఒక షరతు విధింపబడినది. ఆ షరతు ప్రకారము ముద్రణాలయము ప్రభుత్వమునకు వ్యతిరేకముగా ఏ రాజకీయ ప్రయోజనాలకు వినియోగించనని యజమాని ఒక "ఎకరార్‌నామా" దాఖలు చేయవలెను. ఈ విధముగా 'షౌకతుల్ ఇస్లాం' పత్రిక ఆపివేయబడినది. ఇది హైద్రాబాదు వాగ్బంధన శాసన పిశాచ తాండవముయొక్క అనేక నిదర్శనాలలో ఒక్కటిమాత్రమే. హైద్రాబాదు స్వాతంత్ర్య చరిత్రలో యిటువంటి ఉజ్వల ఉదాహరణలింకెన్నియో కలవు.

తెలంగాణములో ఆంధ్రోద్యమము

ఆంధ్రభాషకు అజ్ఞాతవాసము

రెండునూర్ల పాతిక సంవత్సరాల అసఫ్జాహి పరిపాలన ఫలితముగ హైద్రాబాదు రాష్ట్రములో ఆంధ్రుడు తౌరక్యాంధ్రుడైనాడు. అతనికి అరబ్బీ, ఫారసీ భాషలతో అక్షరాభ్యాసము కావించు దుస్థితి కలిగినది. ఉర్దూ భాషయే రాజభాష; మరియు ప్రాథమికదశనుండి విశ్వవిద్యాలయ దశవరకు బోధనా భాష అయినందున ఆంధ్రభాషకు కొన్ని శతాబ్దాల అజ్ఞాతవాసము ప్రాప్తించినది. ఈకాలమున ఆంధ్రుడు అన్ని రంగము లందు వెనుకబడినాడు. పరిపాలనా రంగమున అతనికి తగిన స్థానము లభింపలేదు. పరదా, వరశుల్కము మొదలైన సాంఘిక దురాచారాలు ప్రబలియుండెను. తెలుగు రైతు పన్నుల భారముతో క్రుంగి, దరిద్రదేవత పాదాల క్రింద నలిగిపోయెను. చదువుకున్న వారి సంఖ్య నూటికి మూడింటి వరకు దిగజారెను. తెలంగాణమున పాఠశాలలు, కళాశాలలు చాలా కొద్దిగానుండెను. ఇట్టి పరిస్థితులలో ప్రారంభమయినది ఆంధ్రోద్యమము.

ఆంధ్రోద్యమ ప్రారంభము

హైదరాబాదు నగరమున 1-9-1901 వ సంవత్సరమున స్వర్గీయ కొమర్రాజు వెంకటలక్ష్మరావు ప్రోత్సాహముతో శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము స్థాపితమైనది. ఈ ప్రయత్నమున లక్ష్మణరావు గారి సహచరులుగా నిలచి పని చేసిన వారు మునగాల రాజాగారు

స్వర్గీయ రావిచెట్టు రంగారావుగారు. కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ మును తెలంగాణమందేకాక, సకలాంధ్రమందును మొట్టమొదటి గ్రంథా లయముగా పేర్కొనవచ్చును. తెలంగాణమున హనుమకొండ, వరంగల్ మొదలయిన పట్టణాలలో 1901 నుండి 1910 వరకు మరికొన్ని గ్రంథా లయాలు లక్ష్మణరావుగారి ప్రోత్సాహమున స్థాపితమయినవి. ఈ కాలము ననే విజ్ఞానచంద్రికా గ్రంథమండలి కూడ హైదరాబాదులో స్థాపితమైనది. విజ్ఞాన చంద్రికా గ్రంథమండలిని ఆంధ్ర-తెలంగాణాల మధ్య ధృఢమైన సాంస్కృతిక బంధనముగా ఏర్పాటు గావించిన లక్ష్మణరావుగారే విశా లాంధ్ర ఉద్యమానికి కూడ పునాదులు వేసిరని చెప్పవచ్చును. హైదరా బాదులో ఆంధ్రోద్యమము యీ విధముగా యీ శతాబ్ద ప్రారంభమున వైజ్ఞానికోద్యమముగా ప్రారంభమయి, క్రమక్రమముగ రాజకీయోద్యమ ముగ పరిణమించినది. ఆనాడు గ్రంథాలయోద్యమముద్వారా తెలంగాణ మును ప్రబోధించిన వారిలో కీ॥ శే॥ ఆదిపూడి సోమనాథరావు, కీ॥ శే॥ మైలవరపు నరసింహశాస్త్రి గారలను ప్రత్యేకముగ స్మరించ వలసి యున్నది. శేషాద్రిరమణ కవుల "నిజాంరాష్ట్ర ప్రశంస" అను ఖండ కావ్యమును ప్రత్యేకముగ పేర్కొన వలసియున్నది.

మేలుకొలిపిన సంఘటన

ఇరువది సంవత్సరాల గ్రంథాలయోద్యమము తెలంగాణాను కొంత మేల్కొలిపినది. ఇట్టి సందర్భంలో 1921 వ సంవత్సరమున హైదరా బాదు నగరమున సుప్రసిద్ధ మహారాష్ట్ర విద్వాంసుడైన కర్వే పండితుని అధ్యక్షతన జరిగిన సంఘసంస్కరణ సభలలో అప్పుడు హైదరాబాదులో న్యాయవాదులుగా నుండిన ఆలంపల్లి వెంకటరామారావుగారు తమ ఉప న్యాసమును తెలుగులో ప్రారంభించగా, సభ్యులు చప్పట్లతో హేళనగావిం చిన సంఘటన చరిత్ర నిర్మాణమునకు కారణభూతమైనది. ఈ సంఘట

నను అవమానముగ భావించిన ఆంధ్రులు ఆనాటి రాత్రి కీ॥శే॥ టేకుమాల రంగారావుగారి ఇంటిలో సమావేశమై, ఆంధ్ర జనసంఘమును స్థాపించిరి. ఇది ఆంధ్రోద్యమ చరిత్రలో మహత్తరమైన సంఘటన. ఆంధ్ర జనసంఘ స్థాపన గావించిన సమావేశములో బూర్గుల రామకృష్ణారావు, పద్మవిభూషణ మాడపాటి హనుమంతరావు, ఆదిరాజు వీరభద్రరావు మొదలయిన పెద్దలు పాల్గొనియుండిరి. ఈ ఆంధ్ర జనకేంద్ర సంఘము తత్‌క్షణమే తన పనిని ప్రారంభించి, నూరుగ్గురు సభ్యులను చేర్పించి, 4-4-1922 నాడు కొండా వెంకటరంగారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమును ఏర్పాటు కావించి, చిత్తునియమావళి నామోదించి కార్యనిర్వాహకవర్గమును ఎన్నుకొనుట జరిగినది. ఆనాటి కార్యనిర్వాహకవర్గమునకు కీ॥ శే॥ బారిస్టరు రాజగోపాలరెడ్డిగారు అధ్యక్షులుగను, మాడపాటి హనుమంతరావు పంతులు గారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి.

ఆంధ్ర జనసంఘము ఆదర్శములు

1. ఈ సంఘమునకు నిజాం రాష్ట్రాంధ్ర జనసంఘమని పేరు.
2. నిజాం రాష్ట్రము నందలి ఆంధ్రులయందు పరస్పర సానుభూతిని కలిగించి, వారి అభివృద్ధికై ప్రయత్నించుట యీ సంఘము ఉద్దేశము.
3. ఈ రాజ్యములోని ఆంధ్రులకొరకు సంఘములను, సంస్థలను స్థాపించుట, ఉన్నవానికి సహాయము చేయుట, ఉపన్యాస సభలను సమావేశపరచుట మున్నగు కార్యముల వలన పై ఉద్దేశములు నెరవేర్చబడును.
4. ఈ రాజ్యములోని ప్రతి ఆంధ్ర వ్యక్తియు, పదునెనిమిది వత్సరములకన్న మించిన వయస్సు కలిగి, చదువను, వ్రాయను నేర్చినచో యీ సంఘమున సభాసదుడు కావచ్చును.

ఉన్నత ఆశయాలు

ఈ ఆంధ్రజన కేంద్రసంఘము స్థాపితమైన సంవత్సరము తరువాత అనగా 1923 వ సంవత్సరమున ఒక ఉపనియమావళి సిద్ధము చేయబడి, అందులో జిల్లాలలోను, కేంద్రమునందును ఆంధ్రజన సంఘము నెరవేర్చ వలసిన విధులు యీ విధముగా నిర్ణయింపబడినవి:

అ. గ్రంథాలయములను స్థాపించుట, పఠన మందిరములను పాఠ శాలలను స్థాపించుట.

ఆ. విద్యార్థులకు సహాయము, ప్రోత్సాహము చేయుట,

ఇ. విద్వాంసులను గౌరవించుట.

ఈ. తాళపత్ర గ్రంథములను, శాసనముల ప్రతులను సంపాదించుట, పరిశోధించుట.

ఉ. కరపత్ర మూలమునను, లఘుపుస్తక మూలమునను విజ్ఞానము వ్యాపింపజేయుట.

ఊ. ఆంధ్రభాషా ప్రచారమునకై వలయు ప్రయత్నములు జరుపుట.

ఋ. వ్యాయామములను, కళలను ప్రోత్సాహపరచుట.

ౠ. అనాథలగు వారికి అత్యవసరమగు సహాయము చేయుట.

ఉధృత ప్రచారము

ఈ ఆదర్శములను, సాధనములను గమనించినపుడు యీ సంస్థ నిజాం రాష్ట్రవాసులైన స్త్రీ పురుషులకు మాత్రమే పరిమితమయినటుల స్పష్టమగుచున్నది. తరువాత నగర ఆంధ్ర జనసంఘ కార్యకర్తల పర్యటన, ప్రచార, ప్రబోధ ఫలితముగ జిల్లాలలో ఆంధ్ర జనసంఘములు స్థాపితమైనవి. 1-4-1923 నాడు యీవిధముగ స్థాపితమయిన హైదరాబాదు, సికింద్రాబాదు, వరంగలు, ఖమ్మం, హుజూరాబాదు ప్రతినిధులు

హనుమకొండలో సమావేశమై, ఆంధ్రజన కేంద్ర సంఘ నియమావళి నంగీకరించిరి.

ఈ విధముగ ఏర్పడిన కేంద్ర సంఘము మొదటి సమావేశము 27-7-1923 నాడు హైదరాబాదులో ఏర్పాటుజరిగి, ఆంధ్ర జనకేంద్ర సంఘములు చేయవలసిన కార్యములను నిర్ణయించినది. ఈ కార్యములను పరిశీలించినపుడు ఆంధ్రజనసంఘముల కార్యక్షేత్రము విద్య, వైజ్ఞానిక, వర్తక, వ్యాయామాది సమస్యలకు మాత్రమే పరిమితమై యుండి, రాజకీయాలకు దూరముగా నుండినట్లు స్పష్టము కాగలదు. తరువాత కేంద్ర సంఘ సమావేశాలు నల్లగొండ, మధిర, సూర్యాపేట, జోగిపేట, దేవరకొండ, ఖమ్మం, సిరిసిళ్ళలో మొత్తం ఎనిమిది సమావేశాలు జరిగినవి. ఈ కాలమున ఆంధ్ర జనకేంద్ర సంఘము కార్యక్రమమును పరిశీలించినపుడు విద్యార్థులను ప్రోత్సహించుట, గ్రంథాలయములను స్థాపించుట, గ్రంథాలయ సభలను నిర్వహించుట, వర్తక సంఘములను స్థాపించుట, వర్తక సమస్యలను గూర్చిన లఘు పుస్తకములను ప్రచురించుట, వెట్టి చాకిరి మొదలగు సామాజిక సమస్యలను గూర్చి ప్రబోధము గావించి తీర్మానాలు చేయుట, పాఠశాలల స్థాపనను గూర్చిన సమస్యలను చర్చించుట, ప్రచారకార్యక్రమమును నిర్వహించుట ప్రధానముగ గన్పట్టుచున్నది. మధిర, సూర్యాపేటలో ఈ కేంద్ర సంఘ సమావేశాలతో పాటు రెండు గ్రంథాలయ సభలు కూడ జరిగినవి. తాళపత్ర గంథ సేకణకు గూర్చి యీ సంఘము ప్రత్యేక శ్రద్ధను వహించి, ఒక ఆంధ్ర పరిశోధక సంఘమునుకూడ స్థాపించినది. ఇదియే లక్ష్మణరాయ పరిశోధక మండలి. ఈ మండలి, విశేషించి మండలియొక్క కార్యదర్శి ఆదిరాజు వీరభద్రరావుగారు తెలంగాణమందలి శాసనములను సేకరించి ప్రచురించుటలో ప్రశంసనీయమయిన కృషిని గావించిరి.

అండగా నిలిచిన పత్రికలు

ఈ కాలమున ఆంధ్రోద్యమమునకు అండగా నిల్చిన "నీలగిరి" (స్థాపితము 24-8-1922 నల్లగొండ), "తెలుగు పత్రిక" (స్థాపితము 27-8-1922 మానుకోట తాలూకా) అను వారపత్రికలను ప్రత్యేకముగ ప్రశంసించవలసి యున్నది. 10-5-1926 నాడు ఆంధ్రోద్యమునకు పెట్టనికోటగా 'గోలకొండ' పత్రిక ప్రారంభమైనది. ఆంధ్రోద్యమ వ్యాప్తికి, వికాసమునకు ఈ పత్రికలు మిక్కిలి తోడ్పడినవి. ఆంధ్రజన సంఘము కేవలము రాజకీయేతర సమస్యలనే తీసుకున్నప్పటికినీ ఈ సభల సందర్భమున ప్రభుత్వము యొక్క వ్యవసాయ, పశు చికిత్స, సహకార, వైద్యశాఖల ప్రదర్శనాలు ఏర్పాటు చేసినప్పటికిని, ఇతర విధములుగ ప్రభుత్వముతో సహకరించుటకు ప్రయత్నించినప్పటికిని, ప్రభుత్వమునకు మాత్రము ఇందులో ఏవో రాజకీయాలు ఇమిడియున్నవను అనుమానము అప్పుడప్పుడు కలుగుచుండెను. ఈ అనుమానముతో సభలకు అనుమతి నిచ్చుటయందు ప్రతిబంధకములు కల్పించబడినవి. అప్పుడు హైదరాబాదులో నుండిన వాగ్బంధన శాసనము యొక్క ప్రతిబంధకములను గూడ యెదుర్కొనవలసి వచ్చెను. ఈ వాగ్బంధన శాసన ప్రయోగము వలన ప్రభుత్వము అనుమతిలేక సమావేశాలు జరుపుటగాని, పత్రికలు నడుపుటగాని సాధ్యముగాని పరిస్థితి యేర్పడి యుండెను. ఈ అనుమతి సాధారణముగా దొరుకుచుండెడిది కాదు. విశ్వప్రయత్నము గావించవలసి వచ్చెడిది. ఇట్టి ప్రతికూల పరిస్థితులలో ఈ ఆంధ్రోద్యమ నౌకను బహు జాగ్రత్తగా నడిపిన గౌరవము మాడపాటి హనుమంతరావు పంతులుగారికి చెందుచున్నది. క్రమక్రమముగ ప్రత్యక్ష రాజకీయాలకు దూరమైనప్పటికినీ, ప్రజల కష్ట నిష్ఠురములను గూర్చి ఈ సభలు శ్రద్ధ వహించక తప్పదయ్యెను. అందుచేత తిప్పర్తి, సూర్యాపేట మున్నగుచోట్ల రైతుల కష్ట సుఖములను విచారించుటకు రైతు సంఘములు స్థాపించుట కూడ జరిగెను,

మొత్తము మీద 1930 వ సంవత్సరము వరకు అనగా మొదటి ఎనిమిది సంవత్సరాల కాలము ఆంధ్ర సంస్కృతిని, ఆంధ్ర భాషను కాపాడుటకు కృషి సల్పుటయే ఆంధ్రోద్యమము యొక్క ఆశయమయి యుండెను. ఈ కాలమున స్త్రీల సభలను ఏర్పాటు చేసి మహిళలలో ప్రచారముచేయు కార్యక్రమము నిర్వహించుట జరిగినది. ఆనాడు మహిళా ప్రబోధము గావించిన వారిలో చాట్రాతి లక్ష్మీనరసమ్మగారిని ప్రత్యేకముగ పేర్కొన వలసియున్నది.

ఆంధ్ర మహాసభ అవతరణ

ఆంధ్ర జనసంఘములు ఈ విధముగా అక్కడక్కడ స్థాపితమై కొంత పని చేయుచుండగా "అరువది లక్షలకు మించిన నిజాం రాష్ట్ర ఆంధ్రుల కష్టసుఖములను తెలిసికొనుటకును. వారి సమష్టి అభిప్రాయమును నిర్మించుటకును" ఒక మహాసభ ఏర్పాటు అవసరమను భావము క్రమ క్రమముగ ప్రచారమయి, తత్ఫలితముగ 3,4,5 మార్చి 1930 తేదీలలో జోగిపేటలో మొట్టమొదటి ఆంధ్రమహాసభ ఏర్పాటు జరిగినది. ఈ మహాసభలకు అధ్యక్షులు కీ శే. సురవరం ప్రతాపరెడ్డిగారు. ఈ మహాసభలకు బహు కష్టం మీద క్రింది షరతుల ప్రకారము అనుమతి లభించినది. (1) అధ్యక్షుడు పరదేశీయుడు కాకూడదు. (గైర్‌ముల్కి) (2) ఇతర మతస్థులకు మనస్తాపముకాని, అనుమానముకాని కలుగు పరిస్థితి కల్పింప కూడదు. (3) రాజకీయాల ప్రసక్తి ఉండకూడదు. ఈ మహాసభతో పాటు మొట్టమొదటి ఆంధ్రమహిళా సభ కూడా జరిగినది. ఈ ఆంధ్ర మహాసభలో వాగ్బంధన శాసనము రద్దు చేయవలెననియు, ప్రాథమిక విద్య నిర్బంధముగ ప్రవేశ పెట్టవలెననియు, మద్యపాన దురభ్యాసమును పోగొట్ట వలెననియు, రైతులకు కొన్ని అనుకూలములు కల్పించవలెననియు, వెట్టి చాకిరి పోవలెనననియును. మహిళా సభలో వివాహ సమస్య, వితంతువుల

స్థితి మొదలగు సమస్యలను గూర్చియు తీర్మానములు జరిగినవి. ఈ తీర్మానాలను పరిశీలించినపుడు ఇవి అన్నియు రాజకీయేతర తీర్మానములే యని స్పష్టము కాగలదు. ఈ విధముగ 1930 నుండి 1946 వరకు పదమూడు ఆంధ్ర మహాసభా సమావేశాలు జరిగినవి. ఈ సమావేశాల వలన అపారమైన ప్రబోధము కలిగినది. మొదటి పది మహాసభలతో పాటు పది మహిళా సభలు కూడ జరిగినవి. ఈ మహాసభలు జరుపుకొనుటకు ప్రభుత్వ అనుమతి తీసుకొనుటకై భగీరథ ప్రయత్నాలు జరిపిన నిదర్శనాలు కన్పించుచున్నవి. ఆంధ్రోద్యమము సజీవమైన ప్రజల ఉద్యమముగ అభివృద్ధిచెంది,మహారాష్ట్ర కర్ణాటక ఉద్యమాలకు మార్గదర్శకమై, 1946 తరువాత స్టేటు కాంగ్రెసు ఉద్యమములో లీనమైనది.

సహజ పరిణామము - అలియావర్జంగ్ అనుమానాలు

ఆంధ్రోద్యమము క్రమక్రమ వ్యాప్తి ప్రభుత్వమునకు అనుమానాలు అధికము కావింపజొచ్చినవి. ఈ ఉద్యమము పరిణామము ఆంధ్ర తెలంగాణాల ఏకీకరణగా రూపొందగలదేమోయని 1936 వ సంవత్సరములోనే హైదరాబాదు ప్రభుత్వమునకు అనుమానము కలిగినట్లు అప్పటి హోం సెక్రటరి నవాబ్ అలియానర్జంగ్‌గారు ప్రసంగవశమున నాల్గవ ఆంధ్రమహాసభ అధ్యక్షులైన మాడపాటి హనుమంతరావుగారితో తెలిపినట్లు ఆంధ్రోద్యమ చరిత్రలో గ్రంథస్థము కావింపబడినది. (91 వ పేజీ "తెలంగాణా ఆంధ్రోద్యమము" రెండవ భాగము). ఆనాటి ప్రభుత్వము అనుమానము తుదకు సత్యస్వరూపము దాల్చుట గమనింపదగిన విశేషము.

రానురాను రాజకీయాలు

మొట్టమొదటి అయిదు ఆంధ్ర మహాసభలు రాజకీయాల జోలికి పోలేదు. ఆంధ్ర మహాసభల సమావేశాలలో వ్యాయామ ప్రదర్శనలు,

నాటక ప్రదర్శనలు, ప్రబోధాత్మకమగు పద్యపఠనము మొదలగు సాంస్కృతిక కార్యకలాపములు ప్రత్యేక స్థానము వహించుచుండెను. ఇట్టి పరిస్థితులలో 1937 వ సంవత్సరమున నిజామాబాదులో జరిగిన ఆంధ్ర మహాసభ ఆరవ సమావేశమునకు చరిత్రాత్మకమగు రాజకీయ ప్రాధాన్యము కలదు. ఇందుకు కారణాలు రెండు :

(1) ఆంధ్రమహాసభల్లో తెలుగు మాతృభాష కాని వారు కూడ పాల్గొనుట జరుగుచుండెను. అప్పటివరకు "మహాసభ కార్యక్రమము, చర్యలు కవిలె ఆంధ్రభాషయందే జరుగవలె"నను నియమము ఒకటి యుండెను. కాని నిజామాబాదు సభలో కొందరు ఉర్దూభాషలో మాట్లాడుట, దానిపై కొందరు ఆక్షేపణ తెలుపుట, ఈ ఆక్షేపణలపై తీవ్ర వాదోపవాదములు జరిగి, ఆంధ్ర ప్రాంతమున నివసించు వారందరు వారి మాతృభాష ఏమనయిప్పటికి ఆంధ్రులే యనియు; ఆంధ్రభాష మాట్లాడలేనివారు సభా వేదికనుండి ఇతర భాషలలో మాట్లాడవచ్చుననియు అధిక సంఖ్యాక ప్రతినిధులు నిర్ణయించిరి. మొదటినుండియు ఆంధ్రోద్యమ వ్యాప్తి కుల, మత, వర్గ విచక్షణలకు అతీతముగా జరుగుచుండెను. అందుచేత మహారాష్ట్రులు, కర్ణాటకులు, ముస్లింలు యీ సభలలో పాల్గొని ప్రసంగించుట జరుగుచుండెను. కావున భాషా విషయమై పట్టుదల వహించుట సమంజసము, రాజనీతి కాకుండెను. కుల, మత, వర్గ, భాషావిచక్షణలను పాటింపక నిజాం రాష్ట్రాంధ్ర ప్రాంతమున నివసించు వారందరి అభివృద్ధికై పాటుపడుట యను ఆంధ్రోద్యమము యొక్క విశాల దృక్పథమును అసందిగ్ధముగా స్పష్టీకరించుట యీ సందర్భమున జరిగినది. తత్ఫలితముగ సురవరం ప్రతాపరెడ్డిగారి నాయకత్వమున అసంతృప్తులైన కార్యకర్తలు అభివృద్ధిపక్షము నొకదానిని స్థాపించిరి. కాని ఈ పక్షము చురుకుగా పనిచేసినట్లు అగుపడదు. క్రమక్రమముగ ఆంధ్ర మహాసభ

లలో రాజకీయములు ప్రాధాన్యము వహించి, భాషకు ప్రాధాన్యము తగ్గుట వలన భాషాభిమానులకు కొంత మనస్తాపము, నిస్పృహ కలిగినది. తరువాత మెల్లమెల్లగా ఆంధ్ర భాషాభివృద్ధికి ప్రత్యేక సంస్థ కావలెనను భావము అంకురించి, వ్యాప్తిచెంది, బలపడి 1943 లో హైదరాబాదు నగరమున ఆంధ్ర మహా సభల సందర్భమున ఆంధ్ర సారస్వత సంస్కృతుల అభివృద్ధి ఆశయముతో ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపన జరిగినది. అది యొక ప్రత్యేక చరిత్ర. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆశయాలమీద విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి, ఆంధ్ర జన సంఘ ఆశయాల ప్రభావము స్పష్టముగా కనబడుచున్నదని యీ సందర్భమున గమనించవలసిన సత్యము. రెండవ కారణము ఇంతకన్న ముఖ్యమైనది. ఆంధ్ర మహాసభ కార్యకర్తలలో చాలామంది కాంగ్రెసు భావాలు, జాతీయ భావాలు కలిగి యుండిరి. కాని మొట్టమొదటిసారి ఆంధ్ర మహా సభ వేదికనుండి ఈ నిజామాబాదు సమావేశములోనే "బాధ్యతాయుత ప్రభుత్వము" నిజాం రాష్ట్రాంధ్రుల ఆదర్శమని అర్థము నిచ్చు తీర్మానము ఆమోదింపబడినది. ఈ విధముగా ఆంధ్రోద్యమానికి రాజకీయాలతో సంబంధము లేదను పరిస్థితి తొలగిపోయినది. క్రమక్రమముగ బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన కృషితో ఆంధ్ర మహాసభలో మితవాద నాయకుత పలుకుబడి తగ్గసాగినది. ఈ సమావేశము తరువాత బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన కొరకు అప్పటి స్టేటు కాంగ్రెసు సత్యాగ్రహము నడిపినది. ఈ సత్యాగ్రహముతో ఆంధ్ర మహాసభకు ప్రత్యక్ష సంబంధము లేకపోయినప్పటికి ఆంధ్ర మహాసభ కార్యకర్తలు వ్యక్తిగతముగ యీ సత్యాగ్రహములో పాల్గొనిరి. అప్పటి ఆంధ్ర నాయకులలో ప్రముఖులుగా నుండిన రావి నారాయణరెడ్డి, మందుముల రామచంద్రరావు, జమలాపురము కేశవరావుగార్లు సత్యాగ్రహము కావించి జైలుకు పోయిరి. తరువాత 1940 లో జరిగిన మల్కాపురం ఆంధ్ర మహాసభకూడ రాజకీయముగా

ముఖ్యమైనది. ఆప్పటి హైదరాబాదు ప్రభుత్వము ప్రవేశపెట్టిన రాజ్యాంగ సంస్కరణలను బహిష్కరించవలెనను తీర్మానము యీ మహాసభలో అతివాదులైన రావి నారాయణరెడ్డిగారు ప్రవేశపెట్టిరి. దీనిని మితవాదులైన మందుముల నరసింగరావు, మాడపాటి హనుమంతరావు, కొండా వెంకటరంగారెడ్డిగార్లు ప్రతిఘటించిరి. అయినప్పటికి తీర్మానము నెగ్గినది. ఈ సందర్భమున "ఏడవ ఆంధ్ర మహాసభ నాటికి యువ నాయకత్వము బలపడినది" అని ఆంధ్రోద్యమ చరిత్రకారులు గ్రంథస్థము కావించి యున్నారు. (తెలంగాణ ఆంధ్రోద్యమము, రెండవ భాగము, పుట 142)

ఓరుగల్లు మహాసభ - చీలికలు

1942 సంవత్సరముఓరుగల్లు సమీపమున ధర్మవరముగ్రామమందు జరిగిన ఆంధ్రమహాసభ కూడ రాజకీయముగ చాల ముఖ్యమైనది. ఇందులో రావినారాయణరెడ్డిగారు క్రొత్త ఆదర్శములచే ప్రేరితులై ముందుకు వచ్చిరని "ఆంధ్రోద్యమ చరిత్రకారులు" వ్రాసియున్నారు. క్రమక్రమముగ ఆంధ్ర మహాసభలో రావి నారాయణరెడ్డి గారొక నూతన వర్గమున నాయకత్వము వహించిరి. తత్ఫలితముగా తరువాత జరిగిన సభలలో జాతీయ పక్షము, కమ్యూనిస్టుపక్షము అను రెండు ప్రస్ఫుటమైన వర్గాలు ఏర్పడినవి. భువనగిరిలో జరిగిన పదకొండవ ఆంధ్రమహాసభలో రావి నారాయణరెడ్డి గారి పక్షము ప్రాబల్యము వహించినది. మితవాదులు,జాతీయవాదులు ఇందు పాల్గొనలేదు. భువనగిరి మహాసభ తరువాత ఆంధ్రమహాసభ రెండు మహాసభలుగా చీలిపోయినది. ఒకటి జాతీయాంధ్ర మహాసభ, రెండవది రావి నారాయణరెడ్డిగారి ప్రాబల్యము కలిగిన ఆంధ్రమహాసభ. భువనగిరి మహాసభను బహిష్కరించిన ఆంధ్ర నాయకులు 1945 వ సంవత్సరమున మడికొండలో మందుముల నరసింగరావుగారి అధ్యక్షతన పంద్రెండవ మహాసభ కావించిరి. ఈ మహాసభకు కొండా వెంకటరంగారెడ్డిగారు పెట్టిని

కోటలై యుండిరి. ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావుపంతులు గారి ఆశీస్సులు ఈ సభకు లభించినవి. బూర్గుల రామకృష్ణారావుగారి సానుభూతికూడ యీ మహాసభకు లభించినది. కీ॥ శే॥ జమలాపురం కేశవరావుగారు కూడ ఈ మహాసభనే బలపర్చిరి. రావి నారాయణరెడ్డి వర్గమువారు పంద్రెండవ ఆంధ్ర మహాసభను ఈ సంవత్సరమే ఖమ్మం పట్టణములో జరిపిరి. ఈ విధముగ ఆంధ్ర మహాసభ రెండుగా చీలి పోయినది. తరువాత 1946 లో జమలాపురం కేశవరావుగారి అధ్యక్షతన పదమూడవ మహాసభ మెదకుజిల్లా యందలి కంది గ్రామమున జరిగినది. ఇదియే తుట్టతుది ఆంధ్ర మహాసభ. వైజ్ఞానికోద్యమముగా ప్రారంభమైన ఆంధ్రోద్యమము బాధ్యతాయుత ప్రభుత్వమే తన ఆదర్శముగా నిర్ణయించు కొన్న ఉద్యమముగా పర్యవసించినది. కంది మహాసభ తరువాత ఆంధ్ర మహాసభ స్టేటు కాంగ్రెసులో లీనమయి, స్టేటు కాంగ్రెస్ ఆంధ్ర ప్రాంత సంఘముగ రూపొందినది. ఈ స్టేటు కాంగ్రెస్ ఆంధ్ర ప్రాంత సంఘము మొదటి సమావేశము 1947 లో జడ్చర్లలో జరిగినది. హైదరాబాదులో పోలీసుచర్య జరిగిన తరువాత స్టేటు కాంగ్రెసు హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్‌గా రూపొంది, ప్రత్యేకముగ హైదరాబాదులో ఆంధ్ర ప్రాంతము నకు కాంగ్రెస్ కమిటి అవకాశము లేకపోయినది.

మహాసభలు - అధ్యక్షులు

పదునారు సంవత్సరాల వయస్సు కల్గిన ఆంధ్రోద్యమ చరిత్రలో మొత్తము పదమూడు ఆంధ్ర మహాసభలు జరిగినవి. వీని కధ్యక్షత వహించిన పెద్దలు (1) సురవరం ప్రతాపరెడ్డిగారు, (2) బూర్గుల రామ కృష్ణారావుగారు, (3) పులిజాల వెంకటరంగారావు గారు, (4) మాడపాటి హనుమంతరావుగారు, (5) కొండా వెంకటరంగారెడ్డి గారు, (6) మంద ముల నరసింగరావుగారు, (7) మందుముల రామచంద్రరావుగారు (8)

రావి నారాయణరెడ్డి గారు, (9) (అ) మాదిరాజు రామకోటేశ్వరరావు గారు, (ఆ) బద్దం ఎల్లారెడ్డిగారు, (10) జమలాపురం కేశవరావుగారు, వీనితోపాటు జరిగిన పది మహిళా సభలకు నడింపల్లి సుందరమ్మ, టి. వరలక్ష్మమ్మ, ఎల్లాప్రగడ సీతాకుమారి, మాడపాటి మాణిక్యమ్మ, బూర్గుల అనంతలక్ష్మీదేవి, నందగిరి ఇందిరాదేవి, యోగ్యశీలాదేవి, రంగమ్మ ఓబులరెడ్డిగారలు అధ్యక్షత వహించిరి.

నూతన అధ్యాయము

పోలీసుచర్య తరువాత ఆంధ్రోద్యమములో మరొక అధ్యాయము ప్రారంభమైనది. ఆనాడు 1936లో అప్పటి హైద్రాబాదు హోం సెక్రటరీ ఆంధ్రోద్యమము ఆంధ్ర-తెలంగాణాల ఏకీకరణ ఉద్యమముగా రూపొంద గలదని వెల్లడించిన అనుమానము పోలీసుచర్య తరువాత సత్యమైనది. పోలీసుచర్య తరువాత ఘనపురంలో జరిగిన హైద్రాబాదు ఆంధ్ర ప్రాంత కాంగ్రెస్ సంఘ సమావేశములో ఆంధ్ర-తెలంగాణాల ఏకీకరణ జరుగ వలెనని తీర్మానించబడినది. ఈ తీర్మానమును గోలకొండ మొదలైన తెలుగు పత్రికలు ఆమోదించి హర్షించినవి. నిజామాబాదునందు జరిగిన హైద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశమందు హైద్రాబాదు విభజన జరిగి ఆంధ్ర-తెలంగాణాల ఏకీకరణ జరుగవలెనని అర్థమునిచ్చు తీర్మానము చేయబడినది. ఈ తీర్మానముననే 2-6-53 హైద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ పునరుద్ఘాటించినది. ఈ విధముగ పోలీసుచర్య తరువాత నుండి జూన్ నెల 1954 వరకు హైద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టుపార్టీ మరియు యితర రాజకీయపక్షాలు విశాలాంధ్ర స్థాపనను బలపరచినవి. ప్రత్యేకముగ విశాలాంధ్రోద్యమము ప్రారంభమైనది. విశాలాంధ్ర మహాసభ అవతరించినది. ఆంధ్ర-తెలంగాణ ఏకీకరణకొరకు కృషిచేసినది. జూన్ 1954లో హైద్రాబాదు ప్రదేశ్

కాంగ్రెస్‌లో ఒక వర్గము ప్రత్యేక తెలంగాణా రాష్ట్రము కావలెనను వాదమును లేవదీసినది. తత్ఫలితముగ హైద్రాబాదాంధ్ర రాజకీయ రంగమున విశాలాంధ్రవర్గము, తెలంగాణావర్గము అను రెండు పక్షాలు బయలుదేరినవి. ఉభయపక్షాల వాదనలు భారత ప్రభుత్వమునకు అందజేయబడినవి. హైద్రాబాదు శాసనసభలో అధిక సంఖ్యాకులు విశాలాంధ్రమును బలపర్చినారు. అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గము ఆంధ్ర-తెలంగాణాల ఏకీకరణ జరుగవలెనని సలహా నిచ్చినది. తరువాత హైద్రాబాదు రాజధానిగ ఆంధ్ర-తెలంగాణాల ఏకీకరణ అతిత్వరగా జరిగి సమగ్ర ఆంధ్ర రాష్ట్రముగా 1956 నవంబరు నెల మొదటితేదీ నాడు ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగినది. ఇందువలన నూటయేబది సంవత్సరాల క్రింద ఇంగ్లీషురాజ్య విస్తరణ ఫలితముగా విడిపోయిన మూడుకోట్ల ఆంధ్రులు తిరిగి ఏకపరిపాలన క్రిందకువచ్చి, కృష్ణా గోదావరినదుల జలాలతోపాటు, తెలుగు సీమలోని ప్రకృతిసంపదను తెలుగు ప్రజల అభ్యుదయము కొరకు వినియోగించి "ఆంధ్రావళికి మోదము" కలుగునటుల సకలాంధ్రము సర్వతోముఖాభివృద్ధికొరకు ప్రయత్నించు అవకాశాలు లబ్ధమై, విశాలాంధ్రము భారతదేశమునకు పెట్టనికోటయై, ఆసేతుహిమాచలమున ఒక సుందర నందనవనముగా శోభిల్లుచున్నది.

తెలంగాణములో ఆంధ్ర సారస్వత వికాసము

(1900-1957 మధ్యకాలము)

ఇరువదియవ శతాబ్దమున మొదటి యర్ధభాగము గడచి, రెండవ యర్ధభాగము ప్రారంభమైనది. ఈ యేబది సంవత్సరాలలో మనదేశమున చరిత్ర నిర్మాణము జరిగినది. ఈ యర్ధశతాబ్దము హైదరాబాదు చరిత్రలో అత్యంత ప్రధానమైన ఘట్టము. మధ్యకాలపు రాజవంశ పరిపాలన అంత మొంది సంపూర్ణ బాధ్యతాయుత పరిపాలన మేర్పడినది. తరువాత రాష్ట్ర విభజన జరిగి ఆంధ్రప్రదేశ్ (విశాలాంధ్రము) అవతరించినది. రాజకీయ ముగా జరిగిన యీ మార్పుల ప్రభావము ఆర్థిక, సాంఘిక, సాహిత్య రంగములందు గూడ గోచరించుచున్నది.

హైదరాబాదు ప్రత్యేక పరిస్థితులు

హైదరాబాదు రాష్ట్రము ఆనాడు స్వదేశ సంస్థానాలలోనేగాక, వెనుకబడియున్న స్వదేశ సంస్థానాలలో గూడ మొదటిదిగా నుండెను. ఆనాడు ఇక్కడి పరిపాలకులు ప్రజల భాషలయెడ నేమాత్రము సాను భూతి కలిగియుండలేదు. అంతే కాదు. వారి భాషల అభివృద్ధిని వ్యతిరేకించి వాని యభివృద్ధిని సర్వవిధముల నిరోధించిరి. తత్ఫలితముగా తెలుగు సరస్వతికి కొంత కాలము అజ్ఞాతవాసము తప్పలేదు. రాజనరేంద్రుని నుండి రఘునాథరాయల వరకు రాజాస్థానాలలో ముత్యాల శాలలందు దీనారటకాల తీర్థమాడిన ఆంధ్ర శారద, ఉర్దూ, పార్సీ, అరబ్బీ బిబ్బీల వెనుక నెట్టివేయబడి తబ్బిబ్బు జెందినది. అందుచేత హైదరాబాదు రాష్ట్రమున తెలుగు సరస్వతిని అరబ్బీ, పార్సీ సాంప్రదాయాలచేత

పరిపోషితమైన ఉర్దూ భాషకు ఊడిగము చేయించు ప్రయత్నాలను ప్రతిఘటించుట భాషాప్రియుల ప్రథమ కర్తవ్యమైనది. ఇండియా యూనియన్‌లో ఇంగ్లీషువారు ఏమి చేసినప్పటికిని సారస్వత సమావేశాలను నిషేధించి ఆంధ్ర భాషావికాసమునకు అడ్డుపడలేదు. రాజకీయాలతో ప్రమేయము లేని వీరేశలింగం ప్రభృతుల నిరంతర కృషికి నిరోధములు కలుగలేదు. హైదరాబాదు రాష్ట్ర ప్రత్యేక పరిస్థితుల ననుసరించి ఆంధ్రగ్రంథ పఠనా సక్తిని విద్యావంతులలో నిలిపియుంచుటయే యొక ఘనకార్యమైనది. ఆంధ్ర సారస్వత, సంస్కృతుల వికాసమునకు, అభివృద్ధికి యీ ఘనకార్య సాధనయే ప్రథమ సోపానమైనది. ఈ దృక్పథముతోనే యీ ప్రాంత మందలి తెలుగు భాషా వికాసమును మనము ఆవలోకించవలసి యుండును.

ఉర్దూభాషా ప్రభావము

ఆంగ్లభాషా సంపర్కములేని ఉర్దూభాషా ప్రభావమును గూడ మనము గమనించవలసి యున్నది. హైద్రాబాదులో ఉర్దూభాష రాజభాషయై విశ్వవిద్యాలయ బోధనా భాషయై, విద్యాధిక ప్రపంచమున గణతికెక్కినది. నలుగురు పెద్దలొక చోట సమావేశమైనచో వారి నాలుకలమీద ఉర్దూ సరస్వతియే నాట్యమాడినది. తత్ఫలితముగా విద్యాధికులలో రెండు భిన్నవర్గా లేర్పడినవి. సంస్కృతాంధ్రములందు పాండిత్యము కలిగి పల్లెటూళ్ళలో నివసించుచు, అధునాతన ప్రపంచమునకు దూరముగా నుండి రాజాదరణ లేక, గ్రాసవాసో దైన్యమున కృశించుచుండిన పండిత బృందము మొదటి వర్గము. కొలదియో గొప్పయో పరిచయము ఉర్దూ, పార్సీ భాషలతో కలిగి లౌకిక ప్రపంచమున వ్యవహర్తలైన ఆప్తపరులు రెండవ వర్గము. ఆంగ్లభాషతో యీ రెండు వర్గాలకు కూడ సంబంధము అల్పమే. అందుచేత తెలంగాణములోని ఆంధ్రభాష పైన ఆంగ్లభాషా ప్రభావము ఆలస్యముగా పడినదని చెప్ప

వలసియున్నది. ఉర్దూభాష మరియు ఆంగ్లభాషా ప్రభావాలు పూర్తిగా భిన్నమైనవి. ఉర్దూ వాఙ్మయము పరిమితమైనది. ఆంగ్లవాఙ్మయము అపరిమితమైనది. ఆంగ్లభాషతో పోల్చినప్పుడు ఉర్దూప్రాయము కడు కొద్దిది. ఉర్దూభాష ప్రత్యేకత శృంగారము, సూఫీ తత్వము. ఆంగ్లభాష ప్రపంచ విజ్ఞానమునకు, ప్రపంచ సాహిత్యమునకు ఆటపట్టు. ఉర్దూ అప్పుడప్పుడే పరిపాలకుల భాష యగుటకు ప్రాకులాడు స్థితిలో నుండెను. ఆంగ్లభాష సకల ప్రపంచమునకు వ్యవహారయోగ్యమై, వాడుకలోనికి వచ్చియుండెను. కావుననే ఇండియా యూనియన్‌లో ఆంగ్లభాషవలె అప్పటి హైద్రాబాదు రాష్ట్రములో ఉర్దూభాష పాఠకులను ఉత్తేజితులను జేసి, ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక వాఙ్మయములందు చెప్పదగిన పరిణామాలను కలుగజేయలేకపోయినది. కావున హైద్రాబాదు రాష్ట్రములో ఆంధ్రభాషా వికాసము పూర్వ వాఙ్మయ పఠనము మీదనే యెక్కువ ఆధారపడవలసి వచ్చినది. భావ కవిత్వపు వెల్లువ, నవలా రచనా వ్యాసంగ ప్రవాహము తెలంగాణ క్షేత్రమున తక్కువగా పొంగిపొరలినట్లు కనబడు చున్నది. హైద్రాబాదులో ఆధునికాంధ్ర వాఙ్మయ వికాసము ముఖ్యముగా నాలుగు మార్గముల జరిగినట్లు స్పష్టము కాగలదు. ఒకటి చరిత్ర పరిశోధన, రెండవది విజ్ఞానవాఙ్మయ నిర్మాణము, మూడవది కథానికా రచన, నాలుగవది ప్రభుత్వమునకు ప్రజలకు మధ్య జరిగిన సంఘర్షణచే ప్రేరితమైన కవితా రచన.

సంస్థానాల సేవ

తెలంగాణమున ఆంధ్రభాషా వికాసమునకు తోడ్పడిన సంస్థానాధీశ్వరులను యీసందర్భమున ప్రశంసించవలసియున్నది. ప్రభుత్వ విధానము ప్రజల భాషల అభివృద్ధికి ప్రతికూలముగ నున్న సందర్భమున

నిజాముకు సామంతులై యున్నప్పటికిని గద్వాల, వనపర్తి, అమరచింత మొదలైన సంస్థానాధీశ్వరులు తెలుగు కవులను ఆదరించి, పోషించినారు. ఆధునిక యుగ నిర్మాతలైన తిరుపతి వేంకటకవుల వంటివారు తమ సారస్వత జైత్రయాత్రల సందర్భమున యీ సంస్థానాలకు అరుగుదెంచి సన్మానములను పొందినట్లు "నానారాజ సందర్శనము" తెలుపుచున్నది. ఈ ఆస్థానాలు మినుకుమినుకు మని తెలుగుభాషా దీపములు వెలుగుచున్న ప్రమిదలలో కొంత చమురుపోసి, అవి ఆరిపోకుండునట్లు కాపాడిన గౌరవము సంపాదించుకొనినవి.

లక్ష్మణరావుగారి లక్ష్యాలు

హైదరాబాదు రాష్ట్రమున ఆంధ్ర సారస్వత వికాసానికి వెలుగు గలదారిని జూపిన విజ్ఞాని ధన్యజీవి కొమఱ్ఱాజు వేంకట లక్ష్మణరావు. లక్ష్మణరావుగారు మహారాష్ట్ర దేశమున విద్యాభ్యాసము చేసి, మహారాష్ట్ర భాషలో ప్రావీణ్యము గడించి, అక్కడ జరుగుచున్న వాఙ్మయ కృషిని అవగాహన చేసికొనిన ఆంగ్ల విద్యాధికులు. లక్ష్మణరావుగారు హైదరాబాదు లోని ప్రత్యేక పరిస్థితులను పరిశీలించి, వాఙ్మయ వికాసానికి మూడు ముఖ్యమైన మార్గములను చూపించినారు. ఒకటి గ్రంథాలయోద్యమము. ఊరూర గ్రంథాలయాలను స్థాపించి, నిరక్షరాస్యత, అజ్ఞానములందు మునిగియున్న ప్రజలకు విజ్ఞానము ప్రసాదించి, మన సాహిత్యపు రుచులను ప్రజలకు తెలియజేయవలసిన ఆవశ్యకతను గ్రహించి లక్ష్మణరావుగారు యీ ఉద్యమానికి బలమైన పునాదులు వేసిరి. స్వయముగా హైదరాబాదులో కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము, హనుమకొండలో రాజరాజనరేంద్ర భాషానిలయమును స్థాపించిరి. తరువాత తెలంగాణాలో అనేక గ్రంథా లయాలు అవతరించి, సభలు సమావేశాల ద్వారా మంచి చైతన్యము కలుగచేసి, అనేక యువరచయితల భావనాశక్తికి దోహదముగావించి

అమోఘమైన సేవ జేసినవి. చరిత్ర, విజ్ఞానము లక్ష్మణరావుగారు అభిమానించిన వాఙ్మయ విశేషములు.

ఈ రెండు మార్గముల రచనలు గావించవలసిన్న అవశ్యకతను లక్ష్మణరావుగారు తెలంగాణా ఆంధ్రులకు తెలియజేసినారు. లక్ష్మణరావుగారి విజ్ఞానచంద్రికా గ్రంథమండలికి హైదరాబాదు జన్మస్థానము. చరిత్ర పరిశోధనమున వారి అనుచరులకు, ఏకలవ్య శిష్యులకు హైదరాబాదు ఆటపట్టయినది. ఈ ముప్పది సంవత్సరాల కాలమున ప్రకటితమయిన గ్రంథజాలమును పరిశీలించినచో ఖానీమీద విజ్ఞానము చరిత్రల ప్రబల ప్రభావము మనకు వెల్లడికాగలదు. లక్ష్మణరావుగారిచే స్థాపితమై, వారి అనంతరము వారి స్మారకార్థము "లక్ష్మణరాయ పరిశోధక మండలి" యను నామకరణము పొందిన పరిశోధనా సంస్థ ఆంధ్రదేశ చరిత్రలో అజ్ఞాతముగానున్న సంగతులను వెల్లడిచేయగల అనేక శాసనాలను వ్యయ ప్రయాసల కోర్చి సేకరించి పరిశోధించి పరిశీలించి తెలంగాణ శాసనములను సంపుటముగా ప్రకటించినది. ఇది ఆంధ్రదేశ మంతయును గర్వించదగిన కృషి. ఆంధ్ర భాషా వికాసమునకు అత్యంత ఉపయుక్తమైన సేవ.

విజ్ఞాన సంస్థలు-వివిధ గ్రంథమాలలు

విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి, తత్ప్రచురణలు అనేక ఇతర గ్రంథమాలల అవతరణకు కారణభూతమైనవి. గోలకొండ, కిన్నెర, దివ్యవాణి, సుకృతి, ప్రసాదము, మాతృభారతి, ఆంధ్రశ్రీ, కాకతీయ, పూలతోట, వీరేశలింగ కవికంఠాభరణ, కృషి ప్రచారిణి, శివధర్మ, విజ్ఞాన ప్రచారణి, వేంకటేశ్వర, కావ్యమాల గ్రంథమాలలను ఈ సందర్భమున పేర్కొనవలసి యున్నది. అణా, దేశోద్ధారక, ఆంధ్రకేసరి గ్రంథమాలలు కొద్దివెలలో ప్రజలకు అవసరమైన విజ్ఞానమును ప్రసాదించు ఉత్తమ వచన గ్రంథములను ప్రకటించినవి. సాధన సమితి ఆంగ్ల విద్యాభూషితులయిన

యువకులు స్థాపించి నిర్వహించిన సంస్థ. ఇందులో కథకులు అధిక సంఖ్యాకులు. ఈ సమితి తెలంగాణా రచయితల ఖండకావ్యములను, కథానికలను విరివిగా ప్రకటించి ప్రశంసనీయముగా భాషాసేవ జేసినది. యువకులు నిర్వహించిన మరొక సంస్థ సాహితీ మేఖల. ఆశయము కవితారచన, కావ్య ప్రచారము. ఇందులో కవులు అధిక సంఖ్యాకులు. నూతన భావాలతోపాటు యీ కవులు ప్రబంధముల పక్వతతో కూడిన శైలిని అలవరించుకొనినారు. ఈ యొద్దాణములో పొదిగిన రత్నములు కొన్ని నిజముగా సానలుదీరియున్నవి. ఈ దశాబ్దములోనే అవతరించిన ఆంధ్ర చంద్రికా గ్రంథమాల, విజ్ఞానవర్ధనీ పరిషత్తులు సరిగా విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి ఆశయాలతోనే కృషి చేసి, వివిధ విజ్ఞాన శాఖలకు సంబంధించిన మంచి గ్రంథములను ప్రకటించినవి.

పత్రికల ప్రశంసనీయ కృషి

భాషా వికాసమునకు పత్రికలద్వారా జరిగిన కృషిని ప్రత్యేకముగా పేర్కొనవలసి యున్నది. ఇండియన్ యూనియన్‌లోని పత్రికలకున్న స్వాతంత్ర్యములో నూరవ భాగమైనను హైద్రాబాదు పత్రికలకు లేక పోవుట జగత్ప్రసిద్ధమైన సత్యము. హైద్రాబాదులోని రచయితలకు తగినంత ప్రచారము కలుగకపోవుటకును, ఇతరాంధ్రదేశ రచయితలతో వారికి పరిచయము కలుగక పోవుటకును పత్రికా స్వాతంత్ర్యము లేకపోవుట ముఖ్యకారణమని చెప్పవచ్చును. అయినప్పటికిని తీవ్ర ప్రతిబంధకాలను అధిగమించి కొంతకాలమైనను సేవజేసిన పత్రికలు కొన్ని కలవు. వీని పూర్వసంపుటాలను పరిశీలించినచో కథకులకు, కవులకు, వ్యాసకర్తలకు, విమర్శకులకు, పరిశోధకులకు, నాటికా రచయితలకు ప్రోత్సాహము నిచ్చి యీ పత్రికలు భాషా వికాసమునకు తోడ్పడినట్లు విశదము కాగలదు. ఈ పత్రికల కృషి ఫలితముగా ఉన్నతవిద్య నభ్యసించిన యువకులు నూతన రీతుల భాషాసేవకు బద్ధకంకణులైరి. వీరిలో సకలాంధ్ర ప్రశస్తి గాంచిన కథకులు, రచయితలు క్రమముగా సిద్ధమైనారు. గోలకొండ, తెనుగుపత్రిక. నీలగిరి, సుజాత, శోభ, భాగ్యనగర్, సారథి, ఆంధ్రాభ్యుదయము మొదలైన పత్రికలలో ప్రకటితమైన వాఙ్మయము నాటి తెలం

గాణములో జరిగిన భాషా వికాసమునకు మంచి నిదర్శనము. ఈ కాలమున ఆంగ్లభాషా పరిచయముతో పాటు ఆంధ్రభాషలో ప్రావీణ్యము సంపాదించిన యువకులు ముందంజవేసి కథలు, గేయాలు, వ్యాసాలు మొదలయినవి వ్యావహారిక భాషలో రచించసాగిరి. హైద్రాబాదు పోలీసు నాజీశక్తుల నగ్న నృత్యము, రజాకార్ల రాక్షస కృత్యములు, నిజాము నిరంకుశ చర్యలు, వానిపైన తిరుగుబాటు యువకుల గేయాలలోను, రచనలలోను శక్తివంతమైన శైలిలో వ్యక్తీకరించుట జరిగినది. సజీవమయిన భాషలో కండగల కవిత్వమీ సంఘర్షణసాహిత్యమున సమృద్ధిగా అవతరించినది. ఆంధ్ర సారస్వత పరిషత్తు తెలంగాణ మందంతటను శాఖోప శాఖలతో విస్తరించి, వయోజనులకు రాత్రి పాఠశాలలను నిర్వహించి, పరీక్షలను నిర్వహించి, మనభాషలోని మంచి పుస్తకములను ప్రజాసామాన్యముచేపఠింప చేసి, స్వయముగా ప్రజలకు అవసరమైన విజ్ఞాన ప్రదములగు ఉత్తమ గ్రంథములను ప్రకటించి, దేశములో ఒక మంచి సాహిత్య వాతావరణము కలుగచేసి రచనాశక్తికి సర్వవిధముల దోహద మొసగినది.

విశిష్టమైన ఫక్కిలో తెలుగుభాషా వికాసము

ఈ విధముగా హైద్రాబాదులో రచనా వ్యాసంగము, ఆంధ్ర భాషా వికాసము ఒక విశిష్టమైన ఫక్కిని జరిగినవి. పరిశోధన, విజ్ఞానము, కథానిక, సంఘర్షణ యుగమునకు సంబంధించిన అభ్యుదయ కవిత్వము, తెలంగాణ రచనలలో ప్రధాన స్థానము నాక్రమించుచున్నవి. ఆంధ్ర భాషకు, ఆంధ్ర సంస్కృతికి కృత్రిమమైన సరిహద్దులు, పొలిమేరలు కల్పించుటకు వీలులేదు. అట్టి ప్రయత్నాలు నెరవేరగల అవకాశాలు అంతరించినవి. సమగ్రాంధ్ర దృక్పథముతో సాహిత్యకృషి జరుగవలసి యున్నది. అట్లు జరుగుచున్నది కూడ. కృష్ణా గోదావరీ తుంగభద్రలు సకలాంధ్రులకు సమష్టిస్వత్వము. నన్నయ, తిక్కన, పోతన మొదలగు మహాకవులు వివిధ ప్రాంతాలలో అవతరించి ఆంధ్రభాషను ఆరాధించి నప్పటికిని ఆంధ్రజాతికంతకు వారు సమానముగా గౌరవపాత్రులై యున్నారు. వారి కృషి సకల ప్రాంతములందలి ఆంధ్రభాష అభ్యుదయమునకు మార్గదర్శకమైనది.

ఆంధ్ర సాహిత్యము-తెలంగాణము

'తేనె మాగాణ మీ తెలగాణము'

ఇరువదవ శతాబ్ద మందలి రెండు తరాలకు జెందిన యిద్దరు ప్రముఖ కవీశ్వరులు తెలంగాణ ప్రశస్తిని కీర్తించినారు. "తేనె మాగాణ మీ తెలగాణము. తమ్ముడా! మా తల్లియని పాడరా, సోదరీ మా మాత యని పాడవే!" అని యొకరు ప్రబోధించగా "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" యని ఇంకొకరు ఉద్ఘాటించినారు ఈ కవీశ్వరులలో ఒకరు భారత జాతీయతను, ఆంధ్రదేశ సంస్కృతిని నోరూర నోరార గానము చేసిన ఆంధ్ర మహాశయులు; ఇంకొకరు యావదాంధ్రము యేకము కావలెనను ఆదర్శముతో "మూడు కోటుల నొక్కటే ముడి బిగించ" వలెనని ఉద్బోధించిన యువకవీశ్వరులు. కావున యీ ఉభయులు తెలంగాణమును కీర్తించుటకు కారణము యేవిధమైన సంకుచిత అభిమానము కాదని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఆంధ్రదేశ చరిత్ర పుటలను అవలోకించి నచో చరిత్ర నిర్మాణానికి, సంస్కృతికి, శిల్పమునకు, చిత్రలేఖనమునకు, సాహిత్యమునకు తెలంగాణము ఆదినుండియు అటపట్టయినదన్న సత్యము వెల్లడి కాగలదు.

ఆంధ్ర సాహిత్య చరిత్రలో తెలంగాణ స్థానము

ఆంధ్ర సాహిత్య చరిత్రలో తెలంగాణమునకు గల స్థాన మేమిటి యను ప్రశ్నకు యీ సందర్భమున సమాధానము చెప్పవలసి యున్నది. దేశచరిత్రలోని ఒడుదొడుకుల ప్రభావము అన్ని ప్రాంతాలమీద పడినట్లే తెలంగాణము మీద కూడ పడినది. కాని యే పరిస్థితులలోను సాహిత్య

దీపము యీ ప్రాంతమున యెన్నడును ఆరిపోలేదు. కొంతకాలము యీ జ్యోతి దేదీప్యమానముగా ప్రకాశించినది. మరికొంతకాలము మినుకుమను అముదపు దీపమువలె వెలిగినది. ఆంధ్రసాహిత్యములోని ఉద్గ్రంథములను చెప్పవలసినదని యెవరిని కోరినప్పటికిని వెంటనే మూడు గ్రంథాలను సహజముగా పేర్కొనుట అనివార్యము. ఇందులో మొదటిది భారతము; రెండవది భాగవతము; మూడవది రామాయణము. తిక్కన భారతమును నెల్లూరులో రచించినప్పటికిని, దాని అవిష్కరణము తెలంగాణలోని యేకశిలా నగరమందలి గణపతి దేవుని యాస్థానమున జరిగినదను సత్యము చరిత్రకారులకు తెలిసియేయున్నది. ఆంధ్రులపాలిటి అమృత మూర్తియైన పోతనామాత్యుడు తెలంగాణ ప్రాంతమందలి ఓరుగల్లు పరిసరములందు నివసించి, భాగవత రచన గావించిన సంగతి చరిత్ర ప్రసిద్ధమైనది. భాగవతమునందలి శిథిలభాగములను పూరణ గావించినవారు తెలంగాణ వాస్తవ్యులైన కవీశ్వరులే భాస్కర రామాయణమును రచించిన భాస్కరుడు, మల్లికార్జునుడు, కుమార రుద్రదేవుడు, అయ్యలార్యుడు తెలంగాణమున జన్మించిన కవీశ్వరులని వేరుగా చెప్పవలసిన అవశ్యకత లేదు. రంగనాథ రామాయణ కృతికర్త రాయచూరు జిల్లా వాస్తవ్యుడు. ఇటీవల వరకు, అనగా 1957 సంవత్సరము వరకు యీ జిల్లా పూర్వపు హైదరాబాదు రాష్ట్రము లంతర్భాగమై యుండెను. ఈ విధముగా భారత, భాగవత, రామాయణాలకు తెలంగాణము పరోక్షముగాను, ప్రత్యక్షముగాను జన్మస్థానమైనది. మారన మహాకవి మార్కండేయ పురాణము తెలంగాణములో ఉద్భవించిన ఉత్తమ సారస్వతములో చేరుచున్నది.

జానుతెనుగు ప్రజాసాహిత్యము

సాహిత్యము ప్రజలకు అందుబాటులో నుండవలెనను సత్యమును గుర్తించి, జానుతెనుగులో ప్రజాసాహిత్యానికి మిక్కిలి అనుకూలమైన

ద్విపదలో బసవపురాణమును వ్రాసిన పాలకురికి సోమనాథ కవికి జన్మ స్థానము తెలంగాణము. ఆంధ్ర సారస్వతములో బసవపురాణము సర్వ విధాల విశిష్టమైన రచన. శైవ వాఙ్మయము తెలంగాణములో ప్రకాశించినది. మల్లికార్జున పండితారాధ్యుని శివతత్వసారము, పిడుపర్తి సోమనాథుని బసవపురాణ పద్యకావ్యము ప్రభులింగలీల, కానె సర్వప్ప రచించిన సిద్ధేశ్వర చరిత్రము యీ శైవ వాఙ్మయమున ప్రత్యేకముగా పేర్కొనదగిన గ్రంథములు. శివకవులతోపాటు వైష్ణవకవుల రచనలకును తెలంగాణము జన్మస్థానమైనది. ఘుమ్మీతు జనకల్పకము, తత్వార్థ దర్పణము, యతిరాజవింశతి మొదలైన కావ్యములను రచించిన కవీశ్వరులు యీ ప్రాంతమువారే. మేలుకొలుపులు, మంగళహారతులు మొదలైన గేయ వాఙ్మయమును అపారముగా రచించిన వైష్ణవ కవులు యీ ప్రాంతమున అసంఖ్యాకముగా నున్నారు. క్రీస్తు శకము 1700 ప్రాంతమున యేకామ్ర నాథుడను పండితుడు ప్రతాప చరిత్రమను వచన గ్రంథమను వ్రాసియుండెను. బహుశా ఆంధ్రభాషలోని మొట్టమొదటి వచన గ్రంథమేమో యిది ! తరువాత కొంతకాలానికి అనగా 19 వ శతాబ్దమున తెలంగాణములో మరొక మహా గ్రంథము విరచితమైనది. వేదాంత దృష్ట్యా ఆంధ్ర భాషలో యిది అత్యుత్తమ శ్రేణికి జెందిన గ్రంథమైయున్నది. పరశురామ పంతుల లింగమూర్తి వ్రాసిన సీతారామాంజనేయమే యీ వేదాంత గ్రంథమని ఆంధ్ర సారస్వతముతో పరిచయము గలిగిన ప్రతివారును వెంటనే గ్రహించగలరు. మొట్టమొదటి అచ్చతెనుగు కావ్యము గూడా యీ ప్రాంతముననే విరచితమైనదని ఆంధ్ర సారస్వత చరిత్ర వివరించుచున్నది. పొన్నగంటి తెలగన్న యయాతి చరిత్రము అచ్చతెనుగు కావ్యాలలో మొదటిదే కాక సర్వోత్తమమైనది కూడ. ఈ విధముగా ప్రాచీనాంధ్ర వాఙ్మయమున తెలంగాణ ప్రాంతమందు మహోజ్వలమైన సారస్వత కృషి జరిగినది. జాను తెనుగు శైలి, ద్విపద ఛందస్సు, ప్రత్యేకముగా అచ్చ

దీపము యీ ప్రాంతమున యెన్నడును ఆరిపోలేదు. కొంతకాలము యీ జ్యోతి దేదీప్యమానముగా ప్రకాశించినది. మరికొంతకాలము మినుకుమను అముదపు దీపమువలె వెలిగినది. ఆంధ్రసాహిత్యములోని ఉద్గ్రంథములను చెప్పవలసినదని యెవరిని కోరినప్పటికిని వెంటనే మూడు గ్రంథాలను సహజముగా పేర్కొనుట అనివార్యము. ఇందులో మొదటిది భారతము; రెండవది భాగవతము; మూడవది రామాయణము. తిక్కన భారతమును నెల్లూరులో రచించినప్పటికిని, దాని అవిష్కరణము తెలంగాణలోని యేకశిలా నగరమందలి గణపతి దేవుని యాస్థానమున జరిగినదను సత్యము చరిత్రకారులకు తెలిసియేయున్నది. ఆంధ్రులపాలిటి అమృత మూర్తియైన పోతనామాత్యుడు తెలంగాణ ప్రాంతమందలి ఓరుగల్లు పరి సరములందు నివసించి, భాగవత రచన గావించిన సంగతి చరిత్ర ప్రసిద్ధ మైనది. భాగవతమునందలి శిథిలభాగములను పూరణ గావించినవారు తెలంగాణ వాస్తవ్యులైన కవీశ్వరులే భాస్కర రామాయణమును రచించిన భాస్కరుడు, మల్లికార్జునుడు, కుమార రుద్రదేవుడు, అయ్యలార్యుడు తెలంగాణమున జన్మించిన కవీశ్వరులని వేరుగా చెప్పవలసిన అవశ్యకత లేదు. రంగనాథ రామాయణ కృతికర్త రాయచూరు జిల్లా వాస్తవ్యుడు. ఇటీవల వరకు, అనగా 1957 సంవత్సరము వరకు యీ జిల్లా పూర్వపు హైదరాబాదు రాష్ట్రము లంతర్భాగమై యుండెను. ఈ విధముగా భారత, భాగవత, రామాయణాలకు తెలంగాణము పరోక్షముగాను, ప్రత్యక్షముగాను జన్మస్థానమైనది. మారన మహాకవి మార్కండేయ పురాణము తెలంగాణములో ఉద్భవించిన ఉత్తమ సారస్వతములో చేరు చున్నది.

జానుతెనుగు ప్రజాసాహిత్యము

సాహిత్యము ప్రజలకు అందుబాటులో నుండవలెనను సత్యమును గుర్తించి, జానుతెనుగులో ప్రజాసాహిత్యానికి మిక్కిలి అనుకూలమైన

ద్విపదలో బసవపురాణమును వ్రాసిన పాలకురికి సోమనాథ కవికి జన్మస్థానము తెలంగాణము. ఆంధ్ర సారస్వతములో బసవపురాణము సర్వవిధాల విశిష్టమైన రచన. శైవ వాఙ్మయము తెలంగాణములో ప్రకాశించినది. మల్లికార్జున పండితారాధ్యుని శివతత్వసారము, పిడుపర్తి సోమనాథుని బసవపురాణ పద్యకావ్యము ప్రభులింగలీల, కానె సర్వప్ప రచించిన సిద్ధేశ్వర చరిత్రము యీ శైవ వాఙ్మయమున ప్రత్యేకముగా పేర్కొనదగిన గ్రంథములు. శివకవులతోపాటు వైష్ణవకవుల రచనలకును తెలంగాణము జన్మస్థానమైనది. ముముక్షు జనకల్పకము, తత్వార్థ దర్పణము, యతిరాజవింశతి మొదలైన కావ్యములను రచించిన కవీశ్వరులు యీ ప్రాంతమువారే. మేలుకొలుపులు, మంగళహారతులు మొదలైన గేయ వాఙ్మయమును అపారముగా రచించిన వైష్ణవ కవులు యీ ప్రాంతమున అసంఖ్యాకముగా నున్నారు. క్రీస్తు శకము 1700 ప్రాంతమున యేకామ్రనాథుడను పండితుడు ప్రతాప చరిత్రమను వచన గ్రంథమను వ్రాసియుండెను. బహుశా ఆంధ్రభాషలోని మొట్టమొదటి వచన గ్రంథమేమో యిది! తరువాత కొంతకాలానికి అనగా 19 వ శతాబ్దమున తెలంగాణములో మరొక మహా గ్రంథము విరచితమైనది. వేదాంత దృష్ట్యా ఆంధ్ర భాషలో యిది అత్యుత్తమ శ్రేణికి జెందిన గ్రంథమైయున్నది. పరశురామ పంతుల లింగమూర్తి వ్రాసిన సీతారామాంజనేయమే యీ వేదాంత గ్రంథమని ఆంధ్ర సారస్వతముతో పరిచయము గలిగిన ప్రతివారును వెంటనే గ్రహించగలరు. మొట్టమొదటి అచ్చతెనుగు కావ్యము గూడా యీ ప్రాంతముననే విరచితమైనదని ఆంధ్ర సారస్వత చరిత్ర వివరించుచున్నది. పొన్నగంటి తెలగన్న యయాతి చరిత్రము అచ్చతెనుగు కావ్యాలలో మొదటిదే కాక సర్వోత్తమమైనది కూడ. ఈ విధముగా ప్రాచీనాంధ్ర వాఙ్మయమున తెలంగాణ ప్రాంతమందు మహోజ్వలమైన సారస్వత కృషి జరిగినది. జాను తెనుగు శైలి, ద్విపద ఛందస్సు, ప్రత్యేకముగా అచ్చ

తెనుగు కావ్యరచన, వచనములో చరిత్ర గ్రంథ రచన మొదలైన అనేక వాఙ్మయ వీథులలో మార్గదర్శకమైన గౌరవము తెలంగాణమునకు లభించుచున్నది.

రాజకీయాల ప్రభావము

రాజకీయముగా ఆనాడు కలిగిన మార్పుల ఫలితము తెలంగాణము మీద స్పష్టముగా కనిపించుచున్నది. కాకతీయుల పతనానంతరము రెడ్లు, వెలమలు, కమ్మలు ఆంధ్ర దేశమును, తెలంగాణమును పరిపాలించి యుండిరి. అంతరంగికమైన విభేదాలు యెన్ని యున్నప్పటికిని, ఆంధ్ర భాషా పోషణము వీరి కాలమున చక్కగా జరిగినదని చెప్పవలసియున్నది. తరువాత తెలుగుసీమ కుతుబ్షాహీల హస్తగతమైనది. కుతుబ్షాహీల పరిపాలనలో తెలంగాణమున వైజయంతీ విలాసమును రచించిన సారంగు తమ్మయ్య, యయాతిచరిత్ర కృతికర్త పొన్నగంటి తెలగన్న, షట్చక్రవర్తి చరిత్రను వ్రాసిన మల్లారెడ్డి, తపతీసంవరణోపాఖ్యాన గ్రంథకర్త అద్దంకి గంగాధరకవి మొదలైనవారు ప్రశస్త సారస్వత నిర్మాణము గావించియుండిరి. క్రమక్రమముగా ఆసఫ్జాహీలకు ఆంధ్రదేశము ఆధీనమైనది. ఇంతలోనే ఇంగ్లీషువారు తమ సామ్రాజ్యమును విస్తరింపసాగిరి. తత్ఫలితముగా కుతుబ్షాహీల కాలములో ఏకఖండముగానుండిన తెలుగుసీమ రెండు ప్రాంతాలుగా విడిపోయి; తెలంగాణ ప్రాంతము ఇటీవల వరకు ఆసఫ్జాహీ వంశీయుల పరిపాలనలో నుండుట జరిగినది (1957 వరకు).

ఈ పరిపాలనలో యీ ప్రాంతమున ఆంధ్ర సారస్వతాభివృద్ధి కుంటుపడినదను సత్యము సుప్రసిద్ధమైనది. పరిపాలకులకు ప్రజల భాష మీద ఆదరము లేకుండెను. వారు అభిమానించిన ఉర్దూ, అరబ్బి, పారసీల క్రింద తీయనితెలుగు నలిగిపోయినది. ఈ పరిస్థితుల్లో మినుకుమినుకుమని